DATE: 25-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3 సంచిక(Issue) : 126

పేజీలు - 08 వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

గురువారం 25 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



జర్నలిస్టులకు సుప్రీంలో ఊరట
ఇళ్ల స్థలం కేసులో సానుకూల తీర్పు

5లో



దేశాభివృద్ధిలో శ్రామిక శక్తిదే కీలక భూమిక
కోట్లాది కార్మికుల సంక్షేమానికి నిరంతరాయంగా కృషి
జాతీయ కార్మిక సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని

5లో



## ప్రజల అండదండలు ఉన్నంత వరకు

# కొట్లాడుతూనే ఉంటా

కంఠంలో ప్రాణం ఉండగా తెలంగాణను ఆగం కానివ్వను

ఇష్టపడి కష్టపడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మనది

ఎవరో వచ్చి దీన్ని నాశనం చేస్తుంటే ఊరుకునేది లేదు

రంగారెడ్డి కలెక్టరేట్ ప్రారంభంలో సీఎం కేసీఆర్ ఉద్ఘాటన



రంగారెడ్డి,ఆగస్ట్25: నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం కానివ్వను..అలాగే దీని అభివృద్ధిని వెనక్కి వెళ్లనివ్వనని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇష్టపడి కష్టపడి అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకు సర్వశక్తులను ధారపోస్తానన్నారు. నా బలగం ప్రజలే. మీ అండదండలు, ఆశీర్వచనం ఉన్నంత వరకు తనకేం కాదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కేసీఆర్ ప్రసంగించారు. ఒక ఇల్లు కట్టాలంటే చాలా సమయం ఏర్పడుతుంది. రాష్ట్రం ఏర్పడాలంటే చాలా సంవత్సరాలు పడుతుంది. ప్రాజెక్టు కట్టాలంటే చాలా సమయం పడుతుంది. మూఢనమ్మకాలు, పిచ్చితో, ఉన్మాదంతో వాటన్నింటిని రెండు మూడు రోజుల్లో కూలగొట్టొచ్చు. ఎంత కష్టమైతది. శిథిలమైపోతది. 58 ఏండ్లు తెలంగాణ కోసం కొట్లాడం. అలా కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగం కాకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా మిగతా 2లో..

# రాజాసింగ్ మరోసారి అరెస్ట్

- ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు
- వివిధ కేసుల్లో నిందితుడిగా అరెస్ట్ చేసి జైలుకు తరలింపు
- రాజసింగ్ అరెస్ట్‌కు నిరసనగా బేగం బజార్ బంద్
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు
- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన మద్దతుదారులు



హైదరాబాద్,ఆగస్ట్25: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశాక, భారీ భద్రత నడుమ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. గత ఫిబ్రవరిలో యూపీ ఎన్నికల సందర్భంగా అలాగే ఏప్రిల్ నెలలో శ్రీరామ నవమి సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై మంగళ్ హాట్, షాయినాత్ గంజ్ పీఎస్ లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. తనను నగర బహిష్కరణ చేయాలని ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తూ రాజాసింగ్ సెల్ఫీ వీడియో విడుదల చేసిన కాసేపటికే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అరెస్ట్ వార్త తెలిసి కార్యకర్తలు, అభిమానులు రాజాసింగ్ ఇంటికి భారీగా చేరుకోవడంతో హై టెన్షన్ ఏర్పడింది.
సిటీలో మునావర్ ఫారూఖీ ప్రోగ్రామ్ జరగటానికి కారణం టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలేనని సెల్ఫీ వీడియోలో ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. తాను వీడియో రిలీజ్ చేయడానికి కారణం మునావర్ ఫారూఖీనే అని స్పష్టం చేశారు. తాను కోర్టు ఆదేశాలు పాటించే వ్యక్తినని.. మహమ్మద్ ప్రవక్తపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు.

మిగతా 2లో..

## ఎలాంటి పెగాసస్ స్పైవేర్

# గుర్తించలేదు

- స్పష్టం చేసిన సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం
- విచారణకు కేంద్రం సహకరించలేదని చీఫ్ జస్టిస్ వివరణ



న్యూఢిల్లీ,ఆగస్ట్23: దేశ రాజకీయాలకు ఓ కుదుపుకుదిపేసిన పెగాసస్ స్పైవేర్ పై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ తన రిపోర్టును ఈ రోజు సుప్రీంకోర్టుకు అందచేసింది. దీనిపై సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ రోజు విచారించింది. 29 ఫోన్లను మిగతా 2లో..

## పోలీసుల అధీనంలోకి

# పాతబస్తీ

కర్ఫ్యూను తలపిస్తున్న వాతావరణం

360 మందితో మోహరించిన ఆర్పీఎఫ్ బలగాలు




హైదరాబాద్,ఆగస్ట్23: భాగ్యనగరంలో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. పాతబస్తీని పోలీసులు పూర్తి స్థాయిలో తమ అధీనంలోకి తీసుకున్నారు. ఎక్కడైతే సమస్యాత్మక ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. మిగతా 2లో..

## డీఆర్‌డీఓ కొత్త ఛైర్మన్‌గా శాస్త్రవేత్త సమీర్ కామత్

రక్షణమంత్రికి సలహాదారుగా సతీశ్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్25:డీఆర్‌డీఓ కొత్త ఛైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ కామత్ నియమితుల య్యారు. ప్రస్తుత ఛైర్మన్ సతీశ్ రెడ్డిని రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగాకేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన స్థానంలో ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి కామత్ బాధ్యతలు చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శిగా నియమితులైన ఆయన.. డీఆర్‌డీఓ ఛైర్మన్‌గానూ వ్యవహరించనున్నారు. డీఆర్‌డీఓలో నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా కామత్ ఉన్నారు. కామత్‌కు అరవై ఏళ్లు వచ్చే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో ఉంటారని డీఆర్‌డీఓ వెల్లడించింది. మిగతా 2లో..

## ప్రజానాడి






## రాష్ట్రంలో మతఘర్షణలు..

# సృష్టించే కుట్ర


- బీజేపీపై నెపాన్ని నెట్టాలని చూస్తున్న కేసీఆర్
- అధికారిక కార్యక్రమాల్లో ప్రధానిపై విమర్శలా
- కృష్ణా జలాల్లో వాటాపై నాలుక మడతేసింది ఎవరు?
- కుట్రలతో పాదయాత్రను ఎందుకు అడ్డుకున్నారు
- మేధావులు నిర్బంధాలను గమనించాలి
- సీఎం కేసీఆర్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

హైదరాబాద్,ఆగస్ట్25: రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించి...ఆ నెపాన్ని బీజేపీపైకి నెట్టే ప్రయత్నంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని బండి సంజయ్ అరోపించారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని..ఆయా రాష్ట్రాల్లో ఎక్కడా ఘర్షణలు జరగలేదన్నారు. తెలంగాణలో వాతావరణం పూర్తిగా మారిపోవడానికి.. హైదరాబాద్‌లో గొడవకు కారణం ఎవరో సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు పక్కా ప్లాన్ ప్రకారమే కమెడియన్ మునావర్ ఫారుఖీని హైదరాబాద్ రప్పించారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆయోధ్యపై తీర్పు, ఆర్టికల్ 370 రద్దు చేసినప్పుడు దేశంలో ఎక్కడా మత ఘర్షణలు జరగలేదన్నారు. అభివృద్ధిపై ముఖ్యమంత్రి చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. తాము అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ మతం గురించి మాట్లాడుతు న్నారని అన్నారు. దళిత బంధు టీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప ఎవ్వరికి ఇవ్వలేదని మిగతా 2లో..

## సీఎం హేమంత్ సొరెన్‌కు

# షాక్

- అనర్హతకు సిఫారసు చేసిన ఈసీ
- గవర్నర్ రమేష్ బైస్‌కు ఎన్నికల సంఘం లేఖ



న్యూఢిల్లీ,ఆగస్ట్23: జారండ్ ముక్తి మోర్చా పార్టీ నేత, జార ండ్ సీఎం హేమంత్ సొరెన్ కు షాక్ ఇచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. తనకు తాను మైనింగ్ లీజును పొడగించడం ద్వారా ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినందుకు ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ చేసిన అభ్యర్థనపై ఎన్నికల సంఘం తన అభిప్రాయాన్ని జార ండ్ గవర్నర్ రమేష్ బైస్ కు పంపింది. ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని సీల్డ్ కవర్ లో పంపినట్లు జార ండ్ రాజ్ భవన్ వర్గాలు వెల్లడించారు.మైనింగ్ లీజుల్లో అక్రమాలకు సీఎం హేమంత్ సొరెన్ అక్రమాలకు పాల్పడినట్లు బీజేపీ గవర్నర్ కు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై గవర్నర్ ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని కోరాడు. తాజాగా ఎన్నికల సంఘం హేమంత్ సొరెన్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని సిఫారసు మిగతా 2లో..

# మునుగోడులో అభ్యర్థి ఎంపికపై అభిప్రాయ సేకరణ

ఆశావహులతో రేవంత్ సమీక్ష

గాంధీభవన్‌లో ముగ్గురు నేతలతో ముఖాముఖి

అధిష్టానం ఆదేశిస్తే మునుగోడులో ప్రచారం

కోమటిరెడ్డితో సిఎల్పీ నేత భట్టి చర్చలు

ప్రియాంకకు ప్రాచరంపై చెప్పానన్న కోమటిరెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్25: మునుగోడు ఉప ఎన్నికకు త్వరలోనే అభ్యర్థిని ఖరారు చేసేందుకు కాంగ్రెస్ తన పనిలో నిమగమైంది. ఈ నేపథ్యంలో పార్టీ టికెట్ ఆశిస్తున్న నేతలతో రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో పాల్వాయి స్రవంతి, చల్లమల్ల కఅష్ణారెడ్డి, పల్లె రవికుమార్, కైలాష్ తదితరులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల బలాలు, బలహీనతలపై సాయంత్రానికి ఏఐసీసీకి, పీసీసీ నివేదిక పంపనుంది. ఏఐసీసీ ఆమోదించిన వారినే మునుగోడు ఉప ఎన్నికకు అభ్యర్థిగా పీసీసీ ప్రకటించనుంది. ఈనెలాఖరులోపు అభ్యర్థిని ప్రకటిస్తామని ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గాంధీ భవన్ లో నిర్వహించిన మునుగోడు ఆశావహుల సమావేశంలో మిగతా 2లో..

## ప్రజల అండదండలు ఉన్నంత వరకు
# కొట్లాడుతూనే ఉంటా

మొదటిపేజీ తరువాయి..

ఉండాలన్నారు. బెంగళూరు సిటీ సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరొందింది. అక్కడి ప్రభుత్వాలు చాలా కష్టపడి ఒక వాతావరణాన్ని నిర్మాణం చేశారు. 30 లక్షల మందికి ఐటీలో ప్రత్యక్షంగా ఉద్యోగాలు దొరకుతున్నాయి. ఈ సంవత్సరం మన కంటే తక్కువ ఉద్యోగాల కల్పన జరిగింది. తెలంగాణ ఒక లక్షా 55 వేల ఉద్యోగాలు ఇచ్చింది. కానీ బెంగళూరులో ఈ ఏడాది ఏడెనిమిది వేల ఉద్యోగాలు తగ్గిపోయాయి. అక్కడ వాతావరణాన్ని కలుషితం చేశారు. అలాంటి సమాజాం ప్రశాంతంగా ఉంది. అద్భుతమైనటువంటి ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరుగుతుంది. ఈ దుర్మార్గులు, చిల్లరగాళ్లు, మత పిచ్చిగాళ్ల మాయలో పడొద్దని కేసీఆర్ సూచించారు. తెలంగాణలో అద్భుతమైన రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులే అధికమన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణేనని తెలిపారు. పాత నీటి



వాతావరణం తెలంగాణలో, హైదరాబాద్‌లో రావాలా? మన పిల్లలకు ఉద్యోగాలు రాకుండా పోవాలా? ఆలోచించాల్సిన అవసరం ఉందని కేసీఆర్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణకే బంగారు కొండగా మారిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఎకరం భూమి ఉన్న వ్యక్తి కూడా పెద్ద కోటీశ్వరుడు. ఈ మత పిచ్చిల పడి దాన్ని చెడగొట్టుకోవాలా ఆలోచించాలన్నారు. నీచ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తుంటే చూసి ఊరుకోవద్దని పరోక్షంగా బిజెపిని హెచ్చరించారు. ఓట్ల కోసం భారత సొసైటీని గోస పెట్టే పరిస్థితి తెస్తున్నారు. మోదీ ఆగంఆగం అవుతున్నారు. ఉన్న పదవి చాలాదా? అంతకన్న పెద్ద పదవి లేదు కదా..? మన తెలంగాణలో ఎలాంటి కారుకూతలు కూస్తున్నారో ఆలోచించాలి. తెలంగాణ తీరువా బకాయిలు రద్దు చేసి ఉచితంగా నీరు అందించామని పేర్కొన్నారు. ఉచితంగా నీరు, కరెంట్ అందించామని, రైతుల బకాయిలు రద్దు చేశామని గుర్తుచేశారు. పంట కొనుగోలు చేసి బిల్లులు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇంత అద్భుతమైనా పాలనను తెలంగాణ అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలలో కూడా ఇలా జరుగుతుందని మనం అనుకున్నామా? అని ప్రశ్నించారు. పంటలు పండే తెలంగాణ కావాలా?.. మంటలు మండే తెలంగాణ కావాలా? అని కేసటీఆర్ ప్రశ్నించారు. మంటలు మండే తెలంగాణ అయితే తెలంగాణ దెబ్బతింటుందని కేసీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజాసింగ్ మరోసారి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

హిందూ ధర్మం కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందంటే.. అందుకు కారణం ఎంఐఎం నేతలేనని రాజాసింగ్ ఆరోపించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన హైదరాబాద్ గోష మహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్టు చేయడంతో హైదరాబాద్‌లో ఆయన మద్దతుదారులు నిరసన వ్యక్తం చేపట్టారు. రాజాసింగ్ అరెస్ట్‌ను ఖండిస్తూ..రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజాసింగ్ అరెస్ట్‌కు నిరసనగా స్థానికులు బేగం బజార్‌లో సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి స్వచ్ఛంధంగా దుకాణాలు మూసివేశారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుపై బేగంబజార్ వ్యాపారులు తీవ్రంగా స్పందించారు. పాత కేసుల్లో రాజాసింగ్ ను అరెస్టు చేసిన వెంటనే మార్కెట్లో దుకాణాలు ఒకదాని తర్వాత మరొకటి వరుసగా మూతపడ్డాయి. రాజాసింగ్ పై పీడీ యాక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించడంతో బేగంబజార్ తోపాటు ముక్తార్ గంజ్, మహారాజ్ గంజ్, కిషన్ గంజ్ తదితర మార్కెట్లో ఉన్న దాదాపు వెయ్యి దుకాణాల వ్యాపారాలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి రాజాసింగ్ కు మద్దతుగా నిలిచారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ను అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించిన వెంటనే అఫ్జల్ గంజ్, షాహినాయత్ గంజ్, బేగం బజార్ తదితర మార్కెట్లలో పోలీసు బలగాలను మొహరించారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై వచ్చి తెరచి ఉన్న దుకాణాలను ముసివేయాలని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు.



## డీఆర్‌డీఓ కొత్త చైర్మన్‌గా శాస్త్రవేత్త సమీర్ కామత్

దేశంలోని అగ్రశ్రేణి రక్షణ శాస్త్రవేత్తగా డాక్టర్ సతీష్ పేరొందిన వ్యక్తి. అగ్ని, పృథ్వీ, ఆకాశ్ వంటి క్షిపణి వ్యవస్థల కోసం నావిగేషన్, ఏవియానిక్స్ డిజైన్ రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 2018లో సతీశ్ రెడ్డి డీఆర్‌డీఓ చైర్మన్‌గా నియమితులయ్యారు. 2020లో కేంద్రం ఆయన పదవీ కాలాన్ని రెండేళ్లు పొడిగించింది. ఇప్పుడు ఆ గడువు పూర్తవగా.. రక్షణ మంత్రికి సలహాదారుగా నియమించింది.

## ఎలాంటి పెగాసస్ స్పైవేర్
# గుర్తించలేదు

మొదటిపేజీ తరువాయి..

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించగా.. 5 ఫోన్లలో మాల్‌వేర్‌లు గుర్తించామని..అయితే పెగాసస్ స్పైవేర్ కు సంబంధించి ఎలాంటి రుజువు లేదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ సమయంలో భారత ప్రభుత్వం తమకు సహకరించలేదని కమిటీ సుప్రీంకోర్టుకు వెల్లడించింది. రాజకీయనాయకులు, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తల ఫోన్లను ట్రాప్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పెగాసస్ స్పైవేర్ ను ఉపయోగిస్తోందని విపక్షాలు ఆరోపించిన నేపథ్యంలో సుప్రీం కోర్టు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ పర్యవేక్షణలో కమిటీ నివేదిక రూపొందించింది. ఈ నివేదికను మూడు భాగాలుగా సమర్పిస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. నివేదికలోని ఒక భాగాన్ని పబ్లిక్ గా ఉంచతామని సీజేఐ తెలిపారు. అయితే పూర్తి నివేదికను పూర్తిగా పబ్లిక్ డొమైన్ లో ప్రచురించవద్దని కమిటీ కోరింది. పూర్తి నివేదిక పరిశీలించకుండా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేసును నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ఇజ్రాయిల్ కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ డెవలప్ చేసిన స్పైవేర్ ను ఉపయోగించి ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తల ఫోన్లను కేంద్ర ప్రభుత్వం స్నూప్ చేస్తుందని కాంగ్రెస్ తో పాటు ఇతర ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరడంతో కమిటీని నియమించింది. "ది వైర్" వార్తా పోర్టల్ భారత్ లోని 142 మంది కన్నా ఎక్కువ మందిని లక్ష్యంగా చేసుకుని పెగాసస్ స్పైవేర్ ను ఉపయోగించారని పేర్కొంది. ఈ జాబితాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, ఇద్దరు కేంద్ర మంత్రులు, మాజీ ఎన్నికల కమిషనర్, ఇద్దరు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్లు, మాజీ న్యాయమూర్తి , 40 మంది పాత్రికేయులు ఉన్నారని పేర్కొంది. దీంతో ఒక్కసారిగా దేశ రాజకీయాల్లో పెగాసస్ రచ్చ మొదలైంది.

## పోలీసుల అధీనంలోకి
# పాతబస్తీ

మొదటిపేజీ తరువాయి..

దీంతో మీర్‌చౌక్, చార్మినార్, గోషామహల్ పరిధిలో మొత్తం 360 మంది ఆర్పీఎఫ్ బలగాలు విధుల్లో ఉండగా.. ప్రధాన ప్రాంతాలైన చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, ఫలక్‌నుమా, శాలిబండతో పాటు మొగల్ పురా, తలాబ్ కట్టా, రీన్‌బజార్ ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు బుధవారం రాత్రి 8 గంటలలోపే మూసివేయించారు. అక్కడ రోడ్లపై అకారణంగా తిరుగుతున్న వాహనదారులు, పాదచారులను ఇళ్లకు పంపించేశారు. వీధుల్లో.. గస్తీ వాహనాలతో పెట్రోలింగ్ నిర్వహించి, అదనపు సీపీ స్థాయి అధికారి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. అయితే.. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిన్న రోజున, శాలిబండ, సైదాబాద్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో యువకులు ఆందోళన చేశారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు యువకులను అదుపులోతీసుకున్నారు. అయితే.. అరెస్ట్ చేసిన



యువకులను విడుదల చేయాలని పోలీసులను ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కోరడంతో.. పరిస్థితి సద్దుమణిగాక అర్ధరాత్రి 3 గంటల వేళ 127 మంది యువకులను కంచన్‌బాగ్ పోలీసులు విడుదల చేశారు. ఈనేథ్యంలో.. తెల్లవారుజామున శాలిబండకు వచ్చిన సీపీ సీవీ ఆనంద్, అక్కడ పరిస్థితిని సమీక్షించారు. ప్రాంతంలో.. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా చూసుకోవాలని, పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రాష్ట్రంలో మతఘర్షణలు..
# సృష్టించే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ అన్నారు. ప్రజల్లో బీజేపీకి వస్తున్న ఆదరణను చూసే ప్రజా సంగ్రాయాత్రను అడ్డుకోవడానికి దొంగ కేసులు పెట్టారని మండిపడ్డారు. కావాలనే దాడులు చేయించి అక్రమంగా అరెస్ట్ చేశారని చెప్పారు. దళిత బంధు ఎంత మందికి ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. ఏండ్లు గడుస్తున్నా పోడు భూముల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి కాకపోవడానికి కారణం ఎవరో సీఎం కేసీఆర్ వివరణ ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి ఏం అభివద్ధి చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి పథకానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో స్పష్టంగా చెబుతామన్నారు. మూసీ ప్రక్షాళన... కృష్ణా జలాల వాటా ఏమైందని ప్రశ్నించారు. 575 టీఎంసీలు కృష్ణ జలాలు రావాల్సి ఉండగా.. అప్పటి సీఎంతో కుమ్మక్కై.. 299 టీఎంసీలకు అగ్రిమెంట్ పై సంతకం చేశారని తెలిపారు. ఇప్పుడు సీఎం తమకు 575 టీఎంసీలు రావాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 575 టీఎంసీలపై ఎందుకు ఫైట్ చేయడం లేదన్నారు. రాష్ట్రానికి కేటాయించిన 299 టీఎంసీలైనా ఎందుకు వాడుకోవడం లేదన్నారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయంతో దక్షిణ తెలంగాణ ఎడారిగా మారిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దాడులు, అక్రమ కేసులతో పాదయాత్రను అడ్డుకోవాలని చూశారని, ప్రభుత్వం ఇకనైనా నికృష్ట ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. అధికారిక కార్యక్రమంలో ప్రధానిపై సీఎం కేసీఆర్ ఇష్టానుసారం వ్యాఖ్యానిస్తారా? అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టను మోదీ ఆపారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలో కేసీఆర్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఎడారిగా మారడానికి కేసీఆరే కారణమని ధ్వజమెత్తారు. పంటలు కావాలా?, మంటలు కావాలా? అని కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి అని చెప్పింది కేసీఆర్ కాదా?.. లిక్కర్ స్కామ్ ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించట్లేదు? అని ప్రశ్నించారు.



బీజేపీ పేరు చెప్పుకుంటూ కేసీఆరే ఘర్షణలు రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా మతఘర్షణలు లేవని బండి సంజయ్ తెలిపారు.

## సీఎం హేమంత్ సొరెన్‌కు
# షాక్

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఈసీ నివేదిక ఆధారంగా గవర్నర్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేసులో పిటిషనర్ అయిన బీజేపీ, ప్రజాప్రాతినిధ్య చట్టం , 1951లోని సెక్షన్ 9-ఏ ని ఉల్లఘించినందుకు, అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం ప్రయత్నించిన కారణంగా హేమంత్ సోరెన్ పై అనర్హత వేటు వేయాలని కోరింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 192 ప్రకారం.. ఒక రాష్ట్ర శాసన సభ్యుడు ఏదైనా అనర్హతలకు లోబడి ఉన్నాడా..? లేదా..? అనే ప్రశ్న తలెత్తినప్పుడు గవర్నర్ నిర్ణయం తీసుకుంటారు. గవర్నర్ నిర్ణయమే అంతిమ నిర్ణయం. అయితే ఇలాంటి కేసుల్లో గవర్నర్ ముందుగా సీఈసీ అభిప్రాయాన్ని తీసుకుంటారు. ప్రస్తుతం జార్ఖండ్ అక్రమ మైనింగ్ వ్యవహారంపై సీబీఐ, ఈడీలు కూడా దృష్టి సారించాయి. జార ఒడ్ లోని పలు చోట్ల దాడులు చేస్తోంది.

# మునుగోడులో అభ్యర్థి ఎంపికపై అభిప్రాయ సేకరణ

మొదటిపేజీ తరువాయి..

ఆశావహుల వ్యక్తిగత అభిప్రాయాలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలుసుకున్నారు. టికెట్ ఎవ్వరికిచ్చినా సమిష్టిగా పని చెయ్యాలని నేతలు సూచించారు. ఆశావాహులతో భేటీ అనంతరం హైదర్ గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్కం ఠాగూర్ తో రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క, రాంరెడ్డి దామోదర్ రెడ్డి భేటీ అయ్యారు. మునుగోడులో ప్రధానంగా పాల్వాయి స్రవంతి రెడ్డి, చలమల కృష్ణారెడ్డి మధ్య టికెట్ కోసం తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల బలాలు, బలహీనతలపై సాయంత్రం ఏఐసీసీకి నివేదిక పంపించనున్నారు. అనంతరం ఏఐసీసీ ఆమోదించిన వాళ్ళను అభ్యర్థిగా ప్రకటించనున్నారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉండటంతో అదే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపాలనే యోచనలో కాంగ్రెస్ ఉంది. అధిష్టానం ఆదేశిస్తే మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి వెళ్తానని కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. పార్టీ ఆదేశిస్తే వెంటనే ప్రచారం చేసేందుకు వస్తానని స్పష్టం చేశారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో తన నివాసంలో భేటీ అయిన ఆయన..మునుగోడు ఉపఎన్నిక.. పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు..అభ్యర్థి ఎంపిక వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి వెళ్తానని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయంలో తన అభిప్రాయాలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు తెలిపానని కసరత్తుపై కోమటిరెడ్డికి వివరించానని భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ఆశావహుల పేర్లను తెలియజేశానన్నారు. ఈ విషయంపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించినట్లు చెప్పారు. కాంగ్రెస్ లో తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితుల, మునుగోడు ఉప ఎన్నికల్లో




కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. ఎవరి పేరు సూచించానో చెప్పలేనని..అది పార్టీ అంతర్గత వ్యవహారమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రియాంక గాంధీ ప్రకటిస్తారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి వెళ్తానని ప్రియాంక గాంధీకి చెప్పానన్నారు. ఇప్పుడు మా నాయకుడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు చెప్పానని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లిన భట్టి విక్రమార్క..దాదాపు గంట పాటు చర్చించారు. ఈ సందర్భంగా మునుగోడు అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీలో జరిగిన అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అలాగే కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు నేతలంతా కలిసి పనిచేయాలని ప్రియాంక గాంధీ వెంకట్ రెడ్డికి సూచించారు. దాదాపు 40 నిమిషాలపాటు ప్రియాంక గాంధీతో సమావేశమై...పార్టీకి చెందిన అంశాలపై చర్చించానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అటు మునుగోడు అభ్యర్థి ఎంపిక విషయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో చర్చించాలని పార్టీ నేతలకు ప్రియాంక గాంధీ ఆదేశించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలుపుకుని వెళ్లాలని సూచించారు.

## బండి సంజయ్ యాత్రకు లైన్ క్లీయర్

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**
**నేటినుంచి తిరిగి ప్రారంభించనున్న బండి**
**హనుమకొండ భాజపా సభకు అనుమతి నిరాకరణ**

హైదరాబాద్,ఆగస్ట్25: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. బండి సంజయ్ తన పాదయాత్ర ఆపాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీంతో బండి సంజయ్ హైకోర్టును ఆశ్రయించారు. బండి సంజయ్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మసనం.. పోలీసులు ఇచ్చిన నోటీసులను రద్దు చేసింది. పాదయాత్ర చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. దీంతో బండి సంజయ్ పాదయాత్రకు రెడీ అయ్యారు. జనగామ జిల్లా జాఫర్‌గడ్ మండలం పాంనూర్ నుంచి పాదయాత్ర చేపట్టేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయన రాత్రికి పాంనూర్ చేరుకోనున్నారు. రెండు రోజులుగా నిలిచిన దూరాన్ని శుక్రవారం నుంచి ఆయన పూర్తి చేయనున్నారు. బండి సంజయ్ తెలంగాణ వ్యాప్తంగా ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాలో పాదయాత్ర చేశారు. తాజాగా జనగామ జిల్లాలో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. పట్టణ, గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. అయితే ఇటీవల ఆయన చేస్తున్న పాదయాత్రను టీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో బీజేపీ, టీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగాయి. ఈ నేపథ్యంలో పాదయాత్రను నిలిపి వేయాలని బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేశారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో బీజేపీ నేతలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం బీజేపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్రలో ఉన్న బండి సంజయ్.. మంగళవారం ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించిన ఘటనలో బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ దీక్షకు దిగారు. అయితే దీక్షను భగ్నం చేసిన పోలీసులు బండి సంజయ్ ను వెంటనే పాదయాత్రను నిలిపివేయాలంటూ నోటీసులు ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో బండి పాదయాత్ర చేపడితే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశముందని



అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు పోలీసు నోటీసులను సవాల్ చేస్తూ బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం పాదయాత్రకు ఓకే చెబుతూ ఉత్తర్వులు జారీ చేసింది. భాజపా ఈ నెల 27న హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలో తలపెట్టిన బహిరంగ సభకు అనుమతి రద్దు అయింది. భాజపా సభకు పోలీసుల అనుమతి లేదని ఆర్ట్స్ కాలేజీ యాజమాన్యం పేర్కొంది. పోలీసుల పర్మిషన్ లేనందున తాము సభ నిర్వహించడానికి అనుమతించలేమని కాలేజీ యాజమాన్యం తెలిపింది. మరోవైపు హనుమకొండలో బహిరంగ సభ నిర్వహిస్తామని భాజపా పేర్కొంది. సభ ఏర్పాట్లు పూర్తయ్యాక అనుమతి రద్దు చేయడం సరికాదని ఆ పార్టీ నేత మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బహిరంగ సభ అనుమతి కోసం కోర్టును ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.



కరీంనగర్ పట్టణం 25వ డివిజన్ కిసాన్ నగర్ లో సిసి రోడ్డు డ్రైనేజీ పనులు భూమి పూజ చేసిన బీసీ సంక్షేమల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ సరిత అశోక్.

## ఎల్కతుర్తి హైవే రోడ్డుపై డివైడర్ పెట్టించిన ఏసీపీ శ్రీనివాస్

**ఎల్కతుర్తి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి హైవే రోడ్డు పై యాక్సిడెంట్లు బాగా



జరుగుతున్నందున పోలీస్ సిబ్బంది సిఐ శ్రీనివాస్ జై పరమేష్ ఆధ్వర్యంలో 60 డివైడర్ పిల్లర్స్ తెప్పించి హైవే రోడ్డు పై డివైడర్ గా నాటించడం జరిగినది డివైడర్ పిల్లర్స్ ఒక్కొక్కటి వెయ్యి రూపాయల వరకు ఉంటుంది ఇట్టి పిల్లర్స్ ఖర్చు మొత్తం పోలీస్ శాఖ వారు భరించారు. ఇక నుండి అయినా వెహికల్స్ విలేజి లలో హైవే రోడ్డు పై అతివేగంగా వెళ్లకూడదని తెలియజేశారు.



ఎల్కతుర్తి గ్రామంలోని స్మశాన వాటిక రూపు రేఖలు మార్చి చెట్లు పూల మొక్కలు నాటి నందనవనంగా తీర్చిదిద్దిన ఎల్కతుర్తి సర్పంచ్ ఉమ్మడి నిరంజన్ రెడ్డి, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి తిరుపతి, కారోబార్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది



ముఖ్యమంత్రి కేసీఆర్ ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకున్న సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## వీధి వ్యాపార సముదాయాలను సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ గొల్ల పల్లి రోడ్డులో నిర్మిస్తున్న వీధి వ్యాపార సముదాయాలను గురువారం సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గొల్లపల్లి రోడ్డులో 25 మంది, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 16 మంది వ్యాపారులు రోడ్డు వెడల్పులో భాగంగా వారికి కేటాయిస్తున్న షెడ్లు గతంలో షెడ్లు ఇతర నాయకుల పేరు మీద ఉండి అధిక ధరలకు ఇతరులకు ఇవ్వడం దృష్టికి వచ్చిందని నిజమైన వీధి వర్తకులు టీ కొట్టు, నాయి బ్రాహ్మణ, సెల్ పాయింట్ ఇలా 40 మందికి అందజేయటం కోసం షెడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది అని అన్నారు. కొందరు నాయకులు గతంలో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన పట్టించుకోలేదని నేడు ప్రభుత్వ నిధులతో పేద వీధి వ్యాపారుల కోసం రోడ్డు వెడల్పు చేసి నిర్మాణం చేపడితే అడ్డుతగిలారు అని,అయినా రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి మళ్ళీ కొత్త కాంట్రాక్టర్ తో పనులు మొదలు పెడుతున్నాం అని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కొంత ఆలస్యం అయిందని అన్నారు. ట్రాన్స్ ఫార్మర్ కూడా కొంత రోడ్డుపై ఉందని మున్సిపల్ నిధులతో పక్కన నిర్మాణం చేపడుతామని అన్నారు. కోరుట్ల లో 1997 సం. లో 25 సం.ల క్రితం 100 ఫీట్లు రోడ్డు తీర్మానం అయిందని గత మున్సిపల్ నాయకులకు మాత్రం అభివృద్ధి పై చిత్త శుద్ధి లేదని ఎద్దేవా చేశారు. జగిత్యాల పట్టణంలో దాదాపు 1000 మీటర్ల కోర్టు, పోలీస్ క్వార్టర్, ఆర్డివో ఆఫీస్, ఫారెస్ట్, టౌన్ హాల్, పార్కు, ఫైర్ ఆఫీస్, మహిళ డిగ్రీ కళాశాల, ఓల్డ్ హై స్కూల్, సివిల్ హాస్పిటల్ ఇలా ప్రభుత్వ స్థలాన్ని రోడ్డు వెడల్పు చేసి గోడలు నిర్మాణం చేపట్టి, రంగుల చిత్రాలు వేసి,డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, లైట్లు ఏర్పాటు చేశామని అన్నారు. పట్టణంలో నలు వైపులా మార్కెట్ లు టవర్, రైతు బజార్, బీట్ బజార్, అంగడి బజార్ లలో మార్కెట్ లు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామని అన్నారు. వీది వ్యాపార సముదాయ నిర్మాణ పనులు



త్వరితతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు చుక్క నవీన్, కోరే గంగమల్లు, పిట్ట ధర్మరాజు, కూసరి అనిల్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, బండారి నరేందర్, కూతురు శేఖర్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి. అరవింద్ జన్మదినం, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**మెట్ పల్లి ఆగస్టు 25 (ప్రజా మంటలు):** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన పురస్కరించుకొని బిజెపి మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్ అధ్యక్షతన కోరుట్ల నియోజకవర్గ యువ నాయకుడు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలోని 14 వ వార్డులో ఉన్నజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, కౌన్సిలర్ మరి పోచయ్య,బిజెపి జిల్లా నాయకులు చెట్ల పెల్లి సుకె%శీ%దర్ గౌడ్, యాదగిరి బాబు, తోకల గంగ నరసయ్య, బండారి రమేష్, మద్దెల లావణ్య, పీసరి నరసయ్య, దేవరకొండ మనోజ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేటి విజయ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బోడ్ల నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్ యాదవ్,బీజేవైఎం జిల్లా నాయకులు బోడ్ల గౌతం, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, బీజేవైఎం ఉపాధ్యక్షులు కుడుకల రఘు, బీజేవైఎం కార్యదర్శి భీమనాతి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

**మెట్ పల్లి ఆగస్టు 25 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు సభ్యులు ఘనంగా ఎమ్మెల్యే ని సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనానికి నిధులు గతంలో ఎమ్మెల్యే నిధుల నుండి కేటాయించడం జరిగిందని వారి కోరిక మేరకు రూ. 1,50,000 లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు నేమూరు కొమ్ముల రాజేశ్వరరావు, నంద



గోపాల్, అందే కొండగట్టు, దువ్వ నరసయ్య, అక్కన్న పెల్లి రాజేశ్వర్, గుంటుక అంజయ్య, గంగాధర్, జియా తదితరుల రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణ చెయ్యాలి

**ధర్మపురి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు - పాత పెన్షన్ పునరుద్ధరణ కై నేడు మీట్ అవర్ ఎం.ఎల్.ఏ ,ఎం.పి, మినిస్టర్ అనే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ కు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్ అధ్వర్యంలో సీపీయస్ రద్దు కోరుతూ వినతిపత్రం సమర్పించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి మా ఆకాంక్షను తెలియచేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి, మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెల్లుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధారి మహేష్, జిల్లా కోశాధికారి గొల్లపెల్లి మహేష్ గౌడ్, రాష్ట్ర సాహిత్య కమిటీ సభ్యులు చుక్క కిరణ్ కుమార్, జిల్లా నాయకులు బోగ శ్రీనివాస్, బండారి సతీశ్, రవి, నితిన్, రాము, సతీష్, సిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్ కృష్ణ జీవన్ బజాజ్ జన్మదినం

### విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ పూర్వ జోన్ ఛైర్మన్, జిల్లా గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్ జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా మరిగడి జడ్పిఎస్ఎస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజియన్ ఛైర్మన్ లయన్ గంగి శెట్టి ప్రమోద్ కుమార్ హాజరు కాగా జన్మదినము జరుపుకుంటున్న లయన్ కృష్ణ జీవన్ బజాజ్ మాట్లాడుతు ప్రతి సంవత్సరము క్లబ్ లోని ప్రతి ఒక్కరి జన్మదినము, పెళ్లి రోజులు ఈలాంటి సేవ కార్యక్రమాలు చేస్తామని అన్నారు. లయన్స్ జిల్లాలోనే క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షుడు కుతటి ఉప్పలయ్య, కార్యదర్శి చిదురాల బాబు, ఉపాధ్యాయులు నిర్మల పాల్గొన్నారు.




## లోకమాత పోచమ్మ ఆలయములో ఘనంగా కుంకుమార్చనలు

**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** శ్రీ లోకమాత పోచమ్మ తల్లి



60వ వార్షికోత్సవ సందర్భంగా ఈరోజు దేవాలయ ప్రాంగణంలో అంగడి మఠం భువనేశ్వర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమ పూజలు చేసుకొని అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకొని ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఉచితంగా అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

## పరామర్శ

**కొడిమ్యాల ఆగస్టు 25 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం



తిప్పాయ పల్లి గ్రామానికి చెందిన తెరాస పార్టీ నాయకులు జెట్టి సురేందర్ కుమారుడు జెట్టి రాజు కుమార్ ఇటీవల తిమ్మాపూర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా నరెడ్ల గౌతమ్ రెడ్డి ద్వారా తెలుసుకొని కరీంనగర్ లోని కెల్విన్ హాస్పిటల్ కు వెళ్లి చికిత్స పొందుతున్న అతనికి మరింత మెరుగైన సేవలు అందించవల్సిందిగా వైద్యులకు సూచించారు.



తన జన్మదినం సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ దంపతులు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సారంగాపూర్ మండల ఎలక్ట్రికల్ విద్యుత్తు ఏఈ గా నూతనంగా నియామకమైన సతీష్. వెంట ఏ డిఈ హరీష్, ఏఈ లు రవి, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు

## బదిలీపై వెళ్తున్న పశు సంవర్ధక శాఖ అధికారికి వీడ్కోలు సన్మానం

**జగిత్యాల ఆగస్టు 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పశు వైద్య



సంవర్ధక శాఖ అధికారిగా పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎల్. మనోహర్ పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు పైన జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా గత ఐదు నెలలుగా విశిష్ట సేవలు అందించి జనగామ జిల్లాకు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్లు కందుకూరి పూర్ణచందర్ దైవ వీణ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు ఖాలీక్, రాజలింగం కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్, రాజేందర్ ఆజం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచితాలు ఆర్థిక దివాళా తీసేవిగా ఉండరాదు !

రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన దరిమిలా అన్ని రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని... ఉచితాలపై స్వయం నియంత్రణ పాటిం చాలి. ఉచిత పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడిముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపాలి. అదే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉ చిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటిం చాల్సిన అవసరం ఉ ందని సుప్రీంకోర్టు అభిప్రాయపడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉ చితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరిం చాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. అప్పుడే రాజకీయ పార్టీలకు కళ్లెం వేయగలం. ప్రజలే ఈ విషయంలో సమర్థ నిర్ణయం తీసుకోవాలి. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందు తున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయాలంటూ భాజపా నేత అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ మంగళవారం సుమారు గంటపాటు వివిధ పక్షాల వాదనలు విన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, వికాస్‌సింగ్, అభిషేక్ సింఘ్వి, గోపాల్ శంకర్ నారాయణ న్‌ల వాదనలను పరిగణనలోకి తీసుకున్నారు. పార్లమెంటులో చర్చకు ఒక నేపథ్యం ఉండాలి కనుక దాని కోసం తాను ఈ చర్చను ప్రారంభించి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భావించానని అన్నారు. తన మనసులో ఉన్న భావాలను చర్చ కోసం చెబుతున్నట్లు సిజెఐ వెల్లడించారు.

ఎన్నికల సంఘం, ఆర్థిక సంఘం సభ్యులు, ప్రతిపక్ష, అధికార పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు, ఇతర నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని వివిధ పక్షాల న్యాయవాదులు సూచిస్తున్నట్లు వెల్లడించినా అనుమానాలు ఉన్నాయన్న విషయాన్ని కుండబద్దలు కొట్టారు. వాటన్నింటికీ ఒకే చెప్పినప్పటికీ ఆ కమిషన్‌కు ఎవరు నేతృత్వం వహించాలన్నదే ప్రశ్న ఉదయించింది. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు రెండింటినీ దృష్టిలో ఉ ంచుకొని సూచనలు చేస్తారేమోనన్న ఉ ద్దేశంతో ఉచిత పథకాలపై చర్చ మొదలు పెట్టానని కూడా తెలిపారు. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి చట్టం చేస్తారేమోనని భావించి, కమిటీ, కమిషన్ ఏర్పాటు లాంటి విషయాల గురించి ఆయన ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలికారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ దీనిని స్వీకరించడం ద్వారా చర్చ చేయాల్సి ఉంది. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం ఉండకపోవచ్చు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని



చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బుల గురించి ప్రజలే చర్చించాలి. ఉ చిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి పనికొచ్చే వివిధ రకాల పరికరాలు అందచేస్తుంటారు. ఆ మాత్రం వస్తువులను వారు కొనుక్కోలేరా అని పట్టణ ప్రజలు పెదవి విరుస్తారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అందువల్ల వాటి గురించి చర్చించలేం. ఇన్ని కోట్లమంది ప్రజల భవిష్యత్తును ఒక కమిటీ నిర్దేశిస్తుందని కూడా అనుకోవడానికి లేదని జస్టిస్ ఎన్‌వి రమణ కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ఆ సమయంలో ఎవరైనా తమకు అన్యాయం జరుగుతోందని అనకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. రాష్ట్రాలు ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాలి. కొన్ని పథకాలు ఇంకా అవసరం. పేదలను ఆదుకు నేంత వరకు వాటి అమలులో ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ ఓట్లను రాబట్టేలా చేస్తున్న పథకాలపైనే అభ్యంతరాలు ఉ న్నాయి. ప్రతి చట్టంపై న్యాయసమీక్ష చేసే అధికారం కోర్టుకు ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సమయంలో పంచే ఉచితాలు నేరం కాబట్టి ఆ అంశం గురించి కేంద్ర ఎన్నికల సంఘం చూసుకోవాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజసమా కాదా అన్నదే ముఖ్యం. అలా కాకుండా ప్రభుత్వాలు సాధారణంగా అమలుచేసే పథకాల గురించి అయితే పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. పెన్షన్లు తదితర అంవాలు ఈ కోవలోకి వస్తాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బేరీజు వేసుకోవాలే తప్ప అప్పులతో పథకాల అమలును ఆపగలగాలి. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముక్యం కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పోవాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# చెట్టు దిగులు

రెండు పెద్ద చెట్లు పక్కపక్కనే ఉన్నాయి. ఆ రెండు మంచి స్నేహితులు. రోజూ చక్కగా మాట్లాడుకుంటాయి. తమ కష్టసుఖాలను ఒకళ్లకొకళ్లు చెప్పుకుంటాయి. సంతోషంగా ఉన్నపుడు తమ తలలు తాటించుకొని నవ్వుకుంటాయి. బాధల్లో ఉన్నప్పుడుకొమ్మల చేతుల ద్వారా ఒకరి కన్నీళ్లను మరొకరు తుడిచి కష్టాన్ని పంచుకుంటాయి. ఇంత స్నేహంగా ఉన్న ఈ రెండు చెట్ల మధ్యలో ఒక ప్రహరీ గోడ ఉన్నది. ఈ ప్రహరీ గోడ ఒక స్కూలుది. ఇందులో ఒక చెట్టెమో చిన్న పిల్లల స్కూలులో ఉన్నది. మరొక చెట్టెమో స్కూలు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఉన్నది. దీనికో సమస్య. ఆ స్థలం ఖాళీగా ఉంది కదా అని ఆ వీధి వారందరూ చెత్త అక్కడే తెచ్చి పోస్తారు. ఆ వాసన భరించలేక ఆ చెట్టు రోజూ బాధపడుతూ ఉంటుంది. అదే సమస్యను తన మిత్రునితో చెప్పి తన బాధల బరువును కొంత తగ్గించుకుంటుంది. ప్రహరీగోడ అడ్డుగా ఉన్నా ఆ రెండింటి స్నేహానికి ఏ అడ్డంకి రాలేదు. రెండు వేర్వేరు ఇళ్ళలో పుట్టినా ఒకటే మనసు ఒకటే ప్రాణంగా పెరిగాయి.

ఖాళీ స్థలంలో ఉన్న చెట్టు, స్కూల్లోని చెట్టుని చూసి మురిసిపోతుంది. ఎంత అదృష్టం తన మిత్రునికి. రోజూ తనాల దుర్గంధం పీల్చుకుంటూ బతకాల్సిన ఖర్మలేదు. పైగా పిల్లల స్కూలు కాబట్టి చక్కని పాల బుగ్గల పసివాళ్లు బుడి బుడి అడుగులు వేసుకుంటూ వస్తుంటే ఆ చెట్టు తన కొమ్మలు వంచి ఆకులతో వాళ్ళ ఒళ్ళు నిమురుతూ ఉంటుంది. పొద్దున పూట మాస్టార్లు వచ్చేదాకా మరియు ఇంటెర్వెల్ లోనూ పిల్లలు ఈ చెట్టు కింద నిలబడే గలగల మాట్లాడుకుంటూ ఉంటారు. వాళ్ల ముద్దు ముద్దు మాటలు, కిలకిల నవ్వులూ వింటూ పొంగిపోతుంది. ఇంకా డ్రిల్ పీరియడ్ లో మైదానంలోనే కోకో, కబడ్డీ ఆటలు ఆడుతూ ఉంటే ఒళ్ళు మరచి తన్మయత్వంతో చూస్తుంటుందా చెట్టు. అప్పుడప్పుడు తనతో ఓ మాట చెప్తుంటుంది గర్వంగా.

“పువ్వులు పూసే కాలం రానివ్వు. నా కొమ్మలు, ఆకులు కూడా కంపించకుండా ఒల్లంత పువ్వులే పూస్తాను. బుట్టలు బుట్టలు పూలు పూస్తాను నేను”.

“ఓయ్! మీ స్కూలు పిల్లల కోసమా ఈ పూలు. ఇప్పటి పిల్లలు తలలో పూలు పెట్టుకోవడానికి వాళ్ళకు జడలు లేవు పూర్వకాలంలోలాగా. ఇప్పటి ఆడపిల్లలకు క్రాపులే కదా! మరేం చేస్తావు అంతా విరగబూసి” కొంచెం ఉడికిస్తూ అడిగాను మిత్రురాలిని.

“వాళ్ల జాడల్లోకి కాదులే మిత్రమా! నేను




గంపలు గంపలు పూలు పూసి కింద రాలిస్తే పసివాళ్లు నా పూలమీద నడుచుకుంటూ వెళతారు. వారి పసి పాదాలు కందిపోకుండా నా పూల కార్పెట్ ను పరుస్తా. నేల మీద నున్న మట్టి ఇసుక గుచ్చుకోకుండా ఉంటాయి. చిన్నారులు నా పూల కార్పెట్ పై న్నాడుచుకుంటూ వెళ్తుంటే వారి మృదువైన పాదాలు... అబ్బబ్బ ఊహించుకుంటుంటేనే ఎంత మధురంగా అనిపిస్తుంది” అన్నది ఎంత తన్మయత్వంగా. దాని ఆనందం చూస్తుంటే నీకు గర్వంగా అనిపించింది. ఇంత మంచి మనసు ఉన్నా చెట్టుతోనా నేను స్నేహం చేస్తున్నది. ఎంత అదృష్టం నాడి అనుకుంటూ పొంగిపోయాను.

తెల్లవారి అలవాటు ప్రకారం ‘మిత్రమా!’ అని పలకరించేబోయేసరికి దిగాలు మొహం పెట్టుకొని కనిపించింది స్కూల్లోని చెట్టు.

“ఏమిటి అంతా దిగాలుగా ఉన్నావు? నిన్ననే కదా నీ స్వప్నాన్ని ఎంతో ఆనందంగా పంచుకున్నాం. ఈరోజు ఎందుకు అలా ఉ న్నావు? అన్నానో లేదో ఆ చెట్టు బోటబొటా కన్నీళ్లు కార్చేసింది.

నాతో ఏదో చెప్పాలనుకుంటున్నది గాని మాట పెగలటం లేదు. నేను కన్నీళ్లు తుడుస్తూనే ఉన్నాను ‘ఏం కాదులే’ అన్నట్లుగా. మెల్లిగా వెక్కిళ్ల మధ్య అసలు విషయం చెప్పింది. నిన్న స్కూల్లోని మాస్టారు ఈ చెట్టు కొమ్మను విరిచి బెత్తంగా చేసి పిల్లలి అల్లరి చేస్తున్నారని అందర్నీ బాదాడట. ఆ పిల్లల వీపుల మీద వాతలు తేలాయట. అందరూ ఒకటే ఏడుస్తూ కూర్చున్నారట. ఆ చెట్టెమో వాళ్ల పాదాలు కందిపోకుండా పూల కార్పెట్ పరవలని కల కంటే, ఆ మాస్టారేమో దీన్ని పిల్లల విపుల మీద వాటాలు తేల్చే బెత్తంగా మార్చేశాడు. నాకు నోట మాట రాలేదు, అసలు ఏం సమాధానం చెప్పి ఊరడించాలో కూడా నాకు అర్థం కాలేదు.

డా.. కందేపి రాణీప్రసాద్.




**తెలుగు భాషాభిమానుల, పాఠకుల కోసం....**

తెలుగు భాషపై అభిమానంతో, అనురక్తితో గత నెలరోజులుగా, బహుభాషావేత్త, భాషాశాస్త్రవేత్త, పండితుడు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ బిరుదుచే గౌరవింపబడిన డా. నలిమెల భాస్కర్,. ప్రతి రోజు ముఖపుస్తకంలో రాస్తున్న విలువైన తెలుగు భాషా సొగసులను, విరుపులను, జాతీయాలను, వాడుక పదాల పుట్టుపూర్వోత్తరాలను కలగలిపి, ఇతర భాషలలో ఉన్న సమానార్థకాలను విశ్లేషిస్తున్నారు. ఆయన కలం నుండి జాలువారుతున్న అనేక అంశాలను, తెలుగు భాషాపై అనురక్తిగల పాఠకుల కోసం ప్రతిరోజూ కొన్నిటిని అందిస్తున్నాం. -ఎడిటర్

## తెలుగు -వేగవంతమైన భాష

మన తెలుగు భాష వేగవతి అంటూ ఓసారి ఏబికే ప్రసాద్ గారు సాక్షి లో ఒక వ్యాసం రాసారు చాన్నాళ్ల కింద.అది నిజమే!కొన్ని పదాలు ఎంత వేగంగా మారి పోయాయో చూద్దాం:

1పందుంపుల్ల......పండ్లు తోము పుల్ల
2పదేండెసాలు.....పదిహేను దివసాలు
3భోంచేసారా...భోజనం చేసారా
4నువ్వు వచ్చుట్ల...నువ్వు వచ్చుట వల్ల
5వెన్నుడు...విష్ణువు
6కన్నడు...కఅష్ణుడు
7ఆట్టం...ఆట
8తోట్టం...తోట
9కోట్టం...కోట
10మరుందు..మందు
11విరుందు...విందు
12పరిప్పు...పప్పు
13చెరిప్పు...చెప్పు
14గరి(టె...గంటె
15మొరి(టె...మొంటె
16పుర(ట...పూట,పుంట,పొంటె
17తాళం చెవులు... తాళాలు
18రాజమహేంద్రి..రాజమండ్రి
19దేహళి(గడప..అని అర్థం)...ఢిల్లీ
20పళ్ళి క్కూట్టం...బడి
21క్రీనీడ...క్రైనీడ
22అ’వాక్కులు’చ’వాక్కులు’...అవాకులు చవాకులు
23ఎగా దిగా...ఎగువా దిగువా
24కైక్కూలి..కైకిలి

ఇలా చాలా పదాలు ఉదాహరణలుగా చూపొచ్చు -.

మార్పు చెందిన మరిన్ని పదాలు
1తెలుంగు....తెలుగు
2ఆ అన్న,ఆ యన్న...ఆయన
3ఆ అమ్మ,ఆ యమ్మ,ఆ యమ...ఆమె
4ఆ బిడ్డ,ఆ బిడ...ఆవిడ
5ఆమె...ఆపె,ఆకె
6నా అన్న, నా యన్న...నాయన,నాన్న
7ఆ పొఋదు,అప్పొఋదు,ఆ ప్రొద్దు,ఆ పొద్దు,అప్పొద్దు...అప్పుడు
8నువ్వు నెయి...నూనె
9తీయ నెయి?.. తేనె
10పుల్లటి కూర..పుంటికూర
11మెల్లట కన్ను..మెంట కన్ను
12తొల్లిట చేయి..తొంట చేయి
13మరల......మల్ల,మఱ్ర,మర్ల,మళ్ళీ

# సాహితీ వట వృక్షం జువ్వాడి గౌతమరావు

## కరీంనగర్ సాహితీ వేత్త గౌతమ రావు యాదిలో

ఆయన ఒక సాహితీ పట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీ వేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాళించ దానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి.

జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – ఆగస్టు 24, 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్లో విద్యాభ్యాసం సాగించాడు. ఉ స్మానియా విశ్వ విద్యాల యంలో బీఏ ఎల్ఎల్బీ పట్టా పుచ్చు కున్నాడు. పీవీ నరసింహా రావు, కోవెల సుప్రసన్నా చార్య, కోవెల సంపత్కుమారా చార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉ న్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్టులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్ లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచు కొన్నాడు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా



అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలం తోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేశారు. విశ్వనాథ ‘భక్తియోగ’ అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. “కల్పవృక్షంలో కైకేయి’, ‘వేయి పడగలలో విశ్వనాథ జీవితం’ వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి.

నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు “జయంతి” అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాల న్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు ‘సాహిత్య ధార’ పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువు తున్న సి. నారాయణ రెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రిక లోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానం తోను గడిపాడు. జనతా పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్య పీఠం ఆయనకు అంకితం చేసింది. 2012 ఆగస్టు 24న కరీంనగర్ సాహితీ వట వృక్షం నెలకొరగగా, 25న ఆయన అంత్యక్రియలకు సాహితీ దిగ్గజాలు, సాహిత్యాభి మానులు, ఆయన బంధు బాంధవులు హాజరై ఘన నివాళులు అర్పించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఏజెన్సీ ప్రాంతాల్లో వణికిస్తున్న జ్వరాలు

## వర్షాలు తగ్గడంతో జ్వరాల భయం
## డెంగ్యూ పేరుతో ఆస్పత్రుల దందా

ఏలూరు,ఆగస్ట్23 : ఆంధ్రా, తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో వైరల్ వ్యాధులు విస్తరిస్తున్నాయి. వానాకాలం సీజన్‌లో మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా, డెంగ్యూ జ్వరాలు రావడం సర్వసాధారణమేనని అధికారులు చెబుతున్నా.. డెంగ్యూ భయంతో జనం ఆసుపత్రుల పాలవుతున్నారు. చిన్నపాటి జ్వరం, ఒళ్లునొప్పులు వచ్చినా డెంగ్యూ జ్వరమేమోనని భయపడుతున్నారు. ఇదే అదునుగా కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడీకి తెరలేపుతున్నాయి. ఎలాంటి జ్వరం వచ్చినా డెంగ్యూ జ్వరం అంటూ టెస్టులతో భయపెడుతున్నాయి. సొంతంగానే ల్యాబ్‌లను ఏర్పాటు చేసుకుని రక్త పరీక్షలు నిర్వహిస్తూ డెంగ్యూ జ్వరమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగు తున్నా.. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయంటూ బాధితులు వాపోతున్నారు. ఇలా కరోనా వైరస్ ముప్పు తప్పిందనుకుంటున్న తరుణంలోనే.. డెంగ్యూ జ్వరాల భయం మొదలయ్యింది. పూర్తిగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో.. డెంగ్యూ వ్యాప్తి మరింతగా పెరిగిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసాల్లో డెంగ్యూ జ్వరాల విజృంభణ ఉంటుందని చెబుతున్నారు. రక్త పరీక్షలు మొదలుకొని మందులు, బెడ్ చార్జీలు, ఇతర ఖర్చుల పేరిట వసూలు చేస్తున్నారు. మూడు నాలుగు రోజుల పాటు ఆసుపత్రుల్లో మాములు చికిత్సలు అందిస్తూ ఖరీదైన వైద్యం పేరిట చిలుము వదిలిస్తున్నారు. ఇది చాలదంటూ మళ్లీ టెస్టుల పేరిట అదనంగా దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతు న్నారు. దీనికి తోడు ఆర్‌ఎంపీ వైద్యుల కమిషన్ దందాతో ఆసుపత్రి ఖర్చులు మరింత పెరిగి పోతున్నా యని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి ర్యాపిడ్ టెస్టుల ద్వారానే డెంగ్యూ వ్యాధిని నిర్ధారణ చేస్తున్నాయి. దీంతో బాధితులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. మ్యాక్ ఎలిసా టెస్టు ద్వారానే డెంగ్యూ వ్యాధిని నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. కానీ ప్రైవేట్ ఆసుపత్రులు ఇవేమీ పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రులు డెంగ్యూ బాధితుల సంఖ్యను గోప్యంగా ఉ ంచి వైద్యం అందించడంతో అసలు కేసులు బయటకు రావడం లేదంటున్నారు. జ్వర బాధితుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని ప్రైవేట్ ఆసుపత్రులకు సర్క్యులర్ జారీ చేసారు.



# జర్నలిస్టులకు సుప్రీంలో ఊరట

## ఇళ్ల స్థలం కేసులో సానుకూల తీర్పు

## వారికి కేటాయించిన స్థలంలో ఇళ్లు కట్టుకునేలా ఆదేశాలు

## తీర్పును స్వాగతిస్తూ సీజేఐకి మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు

## ప్రభుత్వం ముందుకు వెళ్లడానికి తీర్పు దోహదపడుతుందని వెల్లడి

## సుప్రీం సీజేఐకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్ సంఘాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్25: జర్నలిస్టులకు హైదరాబాద్‌లో ఇళ్లస్థలాల కేటాయింపు విషయంలో సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు, నిర్మాణానికి సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నారు. జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులకు ఇళ్లస్థలాల కేసులో విచారణ జరిగింది. జర్నలిస్టుల వ్యవహారాన్ని బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులతో ముడిపెట్టకూడదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ..



జర్నలిస్టులకు 12 ఏళ క్రితం ప్రభుత్వాన్ని స్థలాన్ని కేటాయించింది.

ఐఏఎస్, ఐపీఎస్‌ల గురించి నేను మాట్లాడటం లేదు. ఓ చిన్న జర్నలిస్టు ఎందుకు ఇబ్బందిపడాలి. రూ.8వేల నుంచి రూ.50వేల వరకు జీతం తీసుకునే 8వేల మంది జర్నలిస్టుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటున్నాం. వారికి భూమి కేటాయించారు. కానీ అభివృద్ధి చేయలేదు. వారంతా కలిసి స్థలం కోసం రూ.1.33 కోట్లు డిపాజిట్ చేశారు. జర్నలిస్టుల స్థలాన్ని వారు స్వాధీనం చేసుకోవడానికి మేం అనుమతి స్తున్నాం. వారి స్థలంలో నిర్మాణాలు కూడా జరుపుకోవచ్చు. ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలకు సంబంధించిన మిగతా కేసును ఇంకో బెంచ్ ముందు లిస్ట్ చేయాలని సీజేఐ ఎన్వీ రమణ ఆదేశించారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ జర్నలిస్టు సంఘం దీర్ఘకాలిక డిమాండ్‌ను పరిష్కరించినందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణకు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది తెలంగాణ ప్రభుత్వం పాత్రికేయ మిత్రులకు తమ వాగ్దానాన్ని నెరవేర్చడంలో సహాయపడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు.

తెలంగాణ జర్నలిస్టుల నివాసాల కోసం సుప్రీంకోర్టులో ఈ కేసు త్వరగా పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం తరఫున వ్యక్తిగతంగా చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావుకి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ టీయూడబ్ల్యూజే అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్ లు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల కోసం.. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసును పరిష్కరించినందుకుగాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ధర్మాసనానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఇది తెలంగాణ ప్రభుత్వ కృషి ద్వారా అందిన తీపి కబురు అని అల్లం నారాయణ అన్నారు. అలాగే, జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు విషయంలో కృషి చేసి, చొరవ తీసుకున్న మంత్రి కేటీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యను పరిష్కరించినందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణకు మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులో తుది తీర్పు వెల్లడించినందుకు సీజేఐకి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నట్లు మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో పేర్కొన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సుప్రీంకోర్టు తీర్పు తోడ్పడుతుందన్నారు. 15 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులకు ఇళ్లస్థలాల కేసుపై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణతో కూడిన ధర్మాసనం విచారించింది.

# దేశాభివృద్ధిలో శ్రామిక శక్తిదే కీలక భూమిక

## కోట్లాది కార్మికుల సంక్షేమానికి నిరంతరాయంగా కృషి

## జాతీయ కార్మిక సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోడీ

తిరుపతి,ఆగస్ట్25: భారత్ కలలను, ఆశలను నెరవేర్చడం ద్వారా జాతి అభివృద్ధి నిర్మాణంలో దేశ శ్రామిక శక్తి ప్రధాన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఈ రకమైన ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం కోట్లాది మంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంగా పనిచేస్తోందన్నారు. గురువారం సాయంత్రం తిరుపతి వేదికగా జరిగిన జాతీయ కార్మిక సదస్సును ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి ఎస్.హెచ్ భూపేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు. వివిధ రాష్ట్రాల కార్మిక మంత్రులు, కేంద్ర, రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సునుద్దేశించి మోదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వంటి పథకాలు కోట్లాదిమంది కార్మికులకు ఎంతోకొంత రక్షణను, భద్రతను కల్పిస్తున్నాయన్నారు. దేశాభివృద్ధికి కార్మికులు చేస్తున్న కృషి, అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపు ఈ పథకాలని మోదీ అభివర్ణించారు. దేశం కార్మికులకు అవసరమైన సందర్భంలో మద్దతుగా నిలిచిందని, అదే సమయంలో కరోనా సంక్షోభం నుంచీ దేశాన్ని గట్టెక్కించేందకు కార్మికులు తమ పూర్తి శక్తియుక్తులను వెచ్చించారన్నారు. దాని ఫలితంగానే నేడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరోసారి ఆవిర్భవించిందన్నారు. ఈ ఘనత అధికశాతం కార్మికులకే దక్కుతుందన్నారు. కార్మిక శక్తికి భద్రత కల్పించడంలో ఇ-శ్రమ్ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఏడాది కాలంలోనే దేశంలోని 400 ప్రాంతాలకు చెందిన 28 కోట్లమంది కార్మికులు పోర్టల్‌లో నమోదయ్యారన్నారు. ఇది ప్రత్యేకించి భవన నిర్మాణ కార్మికులు, వలస కూలీలు, గృహ పనివారికి బాగా మేలు చేసిందన్నారు.



దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాల పోర్టళ్ళను ఇ-శ్రమ్ పోర్టల్‌తో అనుసంధానించుకోవాలని రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులను ఈ సందర్భంగా ప్రధాని అభ్యర్థించారు. బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబించే ఒకనాటి కార్మిక చట్టాలను రద్దు చేయడంలో గత ఎనిమిదేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం గొప్ప చొరవ చూపిందని మోదీ తెలిపారు.

## ఇటలీలో ఒకే వ్యక్తి మూడు వైరస్‌లు

**కరోనా, హెచ్ఐవి, మంకీపాక్స్ గుర్తింపు**

న్యూఢిల్లీ,ఆగస్ట్25: కరోనా మహమ్మారి, మంకీపాక్స్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఇటలీకి చెందిన 36 ఏళ్ల వ్యక్తికి ఒకే సమయంలో కరోనా వైరస్, మంకీపాక్స్,హెచ్ఐవీ సోకినట్లు తేలడం కలకలం రేపింది. కరోనా మహమ్మారి, మంకీపాక్స్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోన్న సమయంలో.. వైద్య సిబ్బంది చేతికి ఒక కీలక కేసు వచ్చింది. ఇటలీకి చెందిన 36 ఏళ్ల వ్యక్తికి ఒకే సమయంలో కరోనావైరస్, మంకీపాక్స్,హెచ్ఐవీ సోకినట్లు గుర్తించారు. జర్నల్ ఆఫ్ ఇన్ఫెక్షన్‌లో ప్రచురితమైన వార్త ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 19న ఈ కేసు గురించి దానిలో



ప్రచురితమైంది.ఇటలీకి చెందిన సదరు బాధితుడు ఐదురోజుల పాటు స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. వెళ్లొచ్చిన తొమ్మిది రోజులకు ఆ వ్యక్తికి జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, తొడ దగ్గర ప్రాంతంలో వాపు కనిపించాయి. ఆ లక్షణాలు కనిపించిన మూడు రోజుల తర్వాత కరోనా పాజిటివ్‌గా తేలింది. అనంతరం దద్దుర్లు, పొక్కులు రావడం ప్రారంభమైంది. దాంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లగా.. వైద్యులు అతడిని అంటువ్యాధుల చికిత్సా విభాగానికి తరలించారు. కాలేయం, ప్లీహం మీద పడిన ప్రభావాన్ని గుర్తించారు.

అతడిని పరీక్షించగా.. మంకీపాక్స్ సోకినట్లు తెలిసింది. అలాగే హెచ్ఐవీ పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. జీనోమ్ సీక్వెన్స్‌లో అతడు ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఏ.5.1 బారినపడినట్లు వెల్లడైందని ఆ నివేదిక పేర్కొంది. ఇక ఆ వ్యక్తి కరోనా టీకా రెండుడోసులు వేయించుకున్నారు.కొవిడ్, మంకీపాక్స్ నుంచి కోలుకొని.. ఒక వారం తర్వాత అతడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. హెచ్ఐవీ మాత్రం చికిత్స పొందుతున్నారు. రోగ నిర్ధారణ సమయంలో పలు విషయాలను పరిగణనలోకి తీసుకునేందుకు ఈ తరహా కేసులు కీలకంగా మారతాయని పరిశోధకులు వెల్లడించారు. ఇప్పటివరకూ ఇలా ఒకేసారి మూడు వైరస్‌లు సోకిన ఘటన ఇదొకటేనని, మూడింటి బారినపడటం వల్ల అనారోగ్యం తీవ్రమవుతుందనేదానికి తగిన ఆధారాలు లేవని తెలిపారు.

## రాజాసింగ్‌ను జైలుకు పంపాల్సిందే

**ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్**

హైదరాబాద్,ఆగస్ట్23: రాజాసింగ్ పై కేసు నమోదు చేసి, జైలుకు పంపాల్సిందే అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. ఇటీవలే రాజా సింగ్ విడుదల చేసిన వీడియో రిలీజ్ చేయడం వల్ల ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా సింగ్ మహమ్మద్ ప్రవక్తపై అభ్యంతర వ్యాఖ్యలు చేశాడని పేర్కొన్నారు. దానీ ప్రభావంవల్లే ఇప్పుడు పాతబస్తీలో నిరసనలు వెల్లువెత్తాయని మండిపడ్డారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో ప్రశాంత వాతావరణం ఉండేదని, ఇప్పుడు బీజేపీ వల్ల ప్రశాంతంగా ఉన్న నగరం అశాంతి నెలకొందని ఆరోపించారు. రాజా సింగ్ పై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. రాజా సింగ్ భవిష్యత్ లో ఇలాంటి వాక్యాలు చేయకుండా ఉండాలంటే అతని పై కేసు లు నమోదు చేసి జైల్ పంపాలని డిమాండ్ చేశారు. ఓ ప్రజా ప్రతినిధి అయి ఉండి రాజా సిగ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి వాఖ్యలు చేయకుండా ఉండాలంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ స్పందించి రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కోరారు. అయితే.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వీడియోలో ఏ మతాన్ని కించపరచలేదని స్పష్టం చేశారు. కాగా.. కోర్టు పరిమితుల దృష్ట్యా ఎక్కువగా మాట్లాడలేదని.. మిగతా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. తను వీలైనంత త్వరగా షోకాజ్ నోటీసులకు సమాధానం ఇస్తానని తెలిపారు.. తన వివరణతో పార్టీ సంతృప్తి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపార్టీ తనను వదులుకోదని అనుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై తనకు పూర్తి నమ్మకముందని అన్నారు.

## బీజేపీలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్

న్యూఢిల్లీ,ఆగస్ట్25: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా సమక్షంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బీజేపీలో చేరారు. ఆయనకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి నడ్డా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీకి మంచి మూమెంట్ ఉందని కొనియాడారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేస్తానని ప్రకటించారు. ప్రదీప్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సోదరుడు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో ఏర్పడిన విభేదాలతో పాటు, తన సోదరుడు దయాకర్‌రావు మంత్రివర్గంలో ఉండడంతో తనకు రావాల్సిన పదవులు రావడం లేదనే భావనలో ప్రదీప్‌రావు ఉన్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని భావించారు. అయితే ఆ స్థానం నుంచి నన్నపునేని నరేందర్‌ను బరిలోకి దింపారు. ఆ టికెట్ దక్కించుకున్న నరేందర్ ఎన్నికల్లో గెలిచారు. అప్పటి ప్రదీప్‌రావు అసంతృప్తి తెలపడంతో ఎమ్మెల్సీ పదవి ఇస్తామనే హామీతో టీఆర్ఎస్ బుజ్జగించింది. టీఆర్ఎస్‌లో తనకు గుర్తింపు ఇవ్వడం లేదనే కారణంతోనే ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బృందం ప్రదీప్‌రావుతో పలు దఫాలుగా చర్చలు జరిపి పార్టీలో చేరికకు లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది.

## లిక్కర్ కేసు సీబీఐ విచారిస్తోంది

**కవిత కేసులో కోర్టు నోటీసులు అందాక స్పందిస్తా**
**బీజేపీ ఎంపీ పరవేశ్ వర్మ**

న్యూఢిల్లీ,ఆగస్ట్25: ఎమ్మెల్సీ కవిత క్షమాపణ డిమాండ్‌పై ఎంపీ పరవేశ్ వర్మ స్పందించారు. కవిత పరువునష్టం దావా కేసులో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు అందగానే స్పందిస్తానని పరవేశ్ వర్మ తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ లో తాము ఆరోపణలు చేసిన వారికి.. సీబీఐ నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తుందన్నారు. సీబీఐ విచారణలో నిజానిజాలు తేలిపోతాయని పరవేశ్ వర్మ పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణానికి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బీజేపీ నాయకులు టీఆర్ఎస్ పైన, కవితపైన నేరుగా ఆరోపణలు చేశారు. ఇందులో కవిత భర్త తరఫు బంధువుల ప్రత్యక్ష ప్రమేయం ఉన్నట్లు సంబంధిత వర్గాలు మరికొన్ని వివరాలను బయటపెట్టాయి. ఎంపీ పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజీందర్ సిర్సా మద్యం కుంభకోణంపై మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల సలహా మేరకే ఢిల్లీ మద్యం విధానం రూపొందిందని.. ఈ విధానం రూపకల్పనకు సంబంధించిన భేటీలకు వారు కూడా హాజరయ్యారని పర్వేశ్ వర్మ ఆరోపించారు. ఈ కుంభకోణానికి సంబంధించి దేశ వ్యాప్తంగా 31 స్థావరాలపై దాడులు జరిపి 16మందిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. అయితే ఢిల్లీ, తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని కవిత కోర్టును ఆశ్రయించారు. నిరాధార ఆరోపణలతో ప్రకటనలు చేశారని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. ఎంపీ పర్వేశ్ వర్మ ), మాజీ ఎమ్మెల్యే మంజీందర్ సిర్సాలపై పరువునష్టం కవిత దావా వేశారు. ప్రజాజీవితంలో తనకున్న పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించడానికి ఈ పద్ధతులను ఎంచుకు న్నారని న్యాయస్థానానికి నివేదించారు. పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజీందర్ సిర్సా చేసిన ఆరోపణలపై హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కవిత పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేయొద్దని కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## సంగ్రామ యాత్రపై కోర్టు తీర్పు బిజెపి విజయం

**ముగింపు సభ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి**
**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి**

వరంగల్,ఆగస్ట్25: బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రపై కోర్టు తీర్పు తెలంగాణ ప్రజల విజయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సభకు పోలీసులు సహకరించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రకు హైకోర్టు లైన్ క్లియర్ చేసింది. పాదయాత్ర ఆపాలంటూ వరంగల్ పోలీసులు ఇచ్చిన నోటీసులను రద్దు చేసింది. బుధవారం బీజేపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్రలో ఉన్న బండి సంజయ్.. మంగళవారం ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించిన ఘటనలో బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ దీక్షకు దిగారు. అయితే దీక్షను భగ్నం చేసిన పోలీసులు బండి సంజయ్ ను వెంటనే పాదయాత్రను నిలిపివేయాలంటూ నోటీసులు ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో బండి పాదయాత్ర చేపడితే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశముందని అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు పోలీసు నోటీసులను సవాల్ చేస్తూ బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం పాదయాత్రకు ఓకే చెబుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణకు అవార్డు

హైదరాబాద్,ఆగస్ట్25: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ రాష్ట్రానికి అవార్డు దక్కింది. 'మీ సేవ' ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలకు గుర్తింపుగా..ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఎకనమిక్ టైమ్స్' ఈ అవార్డ్‌ని ప్రసాదించింది. గురువారం న్యూఢిల్లీలో ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన డిజిటెక్ కాంక్లేవ్ 2022లో.. ఈ అవార్డును రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే. తారక రామారావు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు విడుదల చేసిన నివేదికలతో పాటు క్షేత్రస్థాయిలో జరిపిన విస్తృత పరిశోధన, అధ్యయనం ఆధారంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఈ అవార్డుకి ఎంపిక చేశారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం(ఈవోడీబీ)లో అత్యుత్తమ ప్రతిభ చూపిన తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అత్యుత్తమంగా ఉన్నాయని ఆ మేగజైన్ ప్రశంసించింది. వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు అమలు చేస్తోన్న సంస్కరణలతో పాటు.. 'మీ సేవ' పోర్టల్ ద్వారా ప్రజలకు మెరుగైన డిజిటల్ సేవలను అందిస్తున్నారని కొనియాడింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న మీసేవ కార్యకలాపాల్లో తీసుకువచ్చిన మార్పుల గురించి, ముఖ్యంగా మొబైల్ ఆధారిత ప్రభుత్వ సేవలు, కాంటాక్ట్‌లెస్ గవర్నెన్స్ దిశగా చేపడుతున్న కార్యక్రమాలు, టీ-వాలెట్ సాధించిన మైలురాళ్ల గురించి వివరించారు. టీఎస్ ఐపాస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు, అలాగే టీఎస్ బీపాస్‌లో దరఖాస్తుల అనుమతుల్ని.. వరుసగా 15, 21 రోజుల్లో పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఈవోడీబీ ర్యాంకుల్లో తెలంగాణ ఎల్లప్పుడూ అగ్రస్థానంలోనే ఉ ందన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఎకనామిక్ టైమ్స్ పురస్కారం మరో నిదర్శనమన్నారు. ఇదే సమయంలో.. తెలంగాణ ప్రభుత్వ విధానాలపై విస్తృతమైన పరిశోధన చేసిన 'ఎకనమిక్ టైమ్స్' పత్రికకు మంత్రి కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కవితపై అక్రమకేసులు పెట్టే కుట్ర

**మండిపడ్డ మంత్రులు, ప్రశాంత్, మహ్మూద్ అలీ**

హైదరాబాద్,ఆగస్ట్25: ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు పెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ సూటిగా కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నందునే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తే ఈడీ, సీబీఐలతో దాడులు



చేయిస్తున్నారని.. బీజేపీ వచ్చినప్పటి నుంచి 20 వేల ఈడీ దాడులు జరిగాయన్నారు. బీహార్, ఢిల్లీ,మహారాష్ట్ర ఇలా ఒక్కో రాష్ట్రాన్ని కేంద్రం టా÷-గ్గ్÷ట్ చేస్తోందని విమర్శించారు. రాజాసింగ్ విషయంలో స్పీకర్ చట్టప్రకారంగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తాము ప్రయత్నం చేస్తున్నామని.. కవిత ఇంటి దగ్గర బీజేపీ కార్యకర్తల స్కెచ్ ప్రకారమే ఆందోళనలు చేశారన్నారు. రాష్ట్రంలో బీజేపీ రౌడీయిజం చేస్తోందని హోంమంత్రి మహుముద్ అలీ అన్నారు. తప్పు చేస్తే బీజేపైనా..ఎంఐఎం అయిన వదిలిపెట్టం అని చెప్పారు. రాజాసింగ్?పై పీడీయాక్ట్ అంశాన్ని పోలీసులు చూసుకుంటారన్నారు. బీజేపీ రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తోందని..రాజసింగ్ వ్యాఖ్యలతో లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రంలోని బీజేపీని
# సాగనంపాలి

**తెలంగాణ కీలక భూమిక పోషించాలి**
**కృష్ణా జలాల వాటా తేల్చడంలో బిజెపి విఫలం**
**బిజెపిని దించితేనే మనం బాగు పడతాం**
**తెలంగాణలో రైతు సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్‌వన్**
**రంగారెడ్డి కలెక్టరేట్ ప్రారంభంలో సీఎం కేసీఆర్**

రంగారెడ్డి,ఆగస్ట్25: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. అప్పుడే ఈ దేశం, తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని సీఎం స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చమంటే మోదీకి చేతకావడం లేదని కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉల్టా పల్టా మాట్లాడుతారు. రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు నీళ్లు రావాలి. 100 దరఖాస్తులు ఇస్తే ఉలుకుపలుకు లేదు. సుప్రీంకోర్టులో కేసు విత్ డ్రా చేసుకుంటే నీళ్లు ఇస్తామని, ట్రిబ్యునల్‌కు సిఫారసు చేస్తామన్నారు కానీ స్పందన లేదన్నారు. ఏడాది అయిపోయిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కేంద్రం నుంచి సాగనంపితేనే మనం అన్ని రకాలుగా బాగుపడుతామని కేసీఆర్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల్లో కూడా తెలంగాణ ఉద్విగ్నమైన పాత్రను పోషించాల ఉందన్నారు. జాతీయ రాజకీయాల్లో పిడికిలి ఎత్తాలి.



మన రాష్ట్రం కూడా బంగారు తెలంగాణగా తయారవుతుంది. జాతీయ రాజకీయాల్లో ఉజ్వలమైన పాత్ర నిర్వహించి మతపిచ్చిగాళ్లను, రక్త పిశాచులను, అప్రజాస్వామిక పద్ధతుల్లో విపక్ష పార్టీల ప్రభుత్వాలను కూలగొట్టే వారికి కచ్చితంగా ఈ దేశంలో స్థానం లేదని నిరూపించేటటువంటి మహాయజ్ఞంలో తెలంగాణ భాగస్వామ్యం కావాలన్నారు. మీ అందరి అనుమతితో ఆ పనికి నేను జెండా ఎత్తుతాను అని మనవి చేస్తున్నానని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మీ కండ్ల ముందే ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు కొత్తగా చక్కటి సమీకృత పరిపాలన భవనాన్ని నిర్మించి ప్రారంభించనందుకు అందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం జరిగే సమయంలో రంగారెడ్డి జిల్లాలో అనేక రకాల తప్పుడు ప్రచారాలు చేశారు. భూములు ధరలు పడిపోతాయని, రాష్ట్రం వస్తే లాభం ఉండదని చెప్పారు. మనకు కరెంట్, మంచినీరు ఇవ్వని వారు మనల్ని గోల్ మాల్ చేసే ప్రయత్నం చేశారు. పట్టుదలతో 14 ఏండ్లు పోరాడితే చాలా త్యాగాల తర్వాత రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. కొత్త జిల్లాలను సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. మీ గ్రామాల్లో అందరితో చర్చ పెట్టాలి. ఒక్కటే ఒక్క మాట మనవి చేస్తున్నా. ఏ సమయంలో గానీ, పురాణం, చరిత్ర చదివినా.. ప్రజలను చైతన్యం చేసే మేధావులు, యువత నిద్రాణమై ఉంటారో.. వాళ్లు చాలా బాధలు అనుభవిస్తారు. మన సొంత చరిత్రనే మనకు మంచి ఉదాహరణ. స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ స్టేట్‌గా ఉన్నాం. ఆ తదనంతరం నాటి నాయకత్వం ఏమరుపాటుగా ఉంటే మనం ఏపీలో భాగమయ్యాం. అనేక బాధలు పడ్డాం. ఉద్యమ సమయంలో అనేక సభల ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యం చేశాం. ఏపీ నుంచి బయటపడేందుకు 1969లో జరిగిన ఉద్యమంలో 400 మంది పిల్లలు బలయ్యారు. మలిదశ ఉద్యమంలో అనేక మంది చనిపోయారు. అహింసా పద్ధతిలో ముందుకు పోయిప్పటికీ అనేక బాధలు అనుభవించాం. బయటపడ్డ తర్వాత ఇక్కడ జరుగుతున్న విషయాలు, కలుగుతున్న సదుపాయాలు మీ కండ్ల ముందే ఉన్నాయి. మీరందరూ వాటిని చూస్తున్నారు. ఇవాళ ఇండియాలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు, రైతుల పథకాలు అమలవుతున్నాయన్నారు. రైతుబీమా సదుపాయం యావత్ ప్రపంచంలోనే ఎక్కడా లేదు. ఓ గుంట ఉన్న రైతు చనిపోయినా వారం పది రోజుల్లో రూ. 5 లక్షలు బీమా కింద జమ అవుతున్నాయి. వేరే చోట రైతులు చాలా బాధలు పడుతున్నారు. కానీ తెలంగాణ రైతులకు ఆ బాధలు లేవు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికాం. డబ్బులు రెండు మూడు రోజుల్లోనే జమ అవుతున్నాయి. ఆ విధంగానే రైతుబంధు డబ్బులు మీ ఖాతాల్లో జమ అవుతున్నాయి. రైతుల అప్పులు చేయకుండా పంటలు పండిస్తున్నారు. 24 గంటలు వ్యవసాయానికి ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం. ఈ విషయాలు కొత్తవి కావని కేసీఆర్ స్పష్టం చేశారు.

# బీసీ సంఘ నాయకులచే అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం పిలుపుమేరకు



బీసీ విద్యార్థుల డిమాండ్ సాధనకై బీసీ సంఘ నాయకులు అదనపు కలెక్టర్కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ ,మైనారిటీ సంబంధించిన రెండు సంవత్సరాల ఫీజు బకాయలు వెంటనే చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగా హాస్టల్ ప్రారంభించాలని, బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్ పెంచాలని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్కాలర్షిప్ల 5500 నుండి 20 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ముసిపట్ల లక్ష్మీనారాయణ, కొక్కు గంగాధర్, తిరుపురం రామచందర్, అనుమల సంజయ్, సామ్రాట్ జాజాల రమేష్, గుంటి గంగారం కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రెయిన్బో యూత్ పరామర్శ, సహాయం

**తరిగొప్పుల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** మేము సైతం అంటూ వారి గ్రామాల్లోని



పేద ప్రజలకు తమ వంతు సహాయ చేస్తామని అంటున్న రెయిన్బో యూత్ యువకులు. ఇటీవల అక్కరాజుపల్లి గ్రామంలో గౌరంతల పాండారి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు వంట సామాగ్రిని యువకులు అందించారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో యూత్ ప్రెసిడెంట్ జొన్నగొని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం రాజు, యూత్ సభ్యులూ రాజేంద్ర ప్రసాద్, రవి, రాజు, నరహరి, అక్తర్, తరుణ్ పాల్గొన్నారు.

# ఎం.పీ. అరవింద్ జన్మదినం, రక్త దాన శిబిరం ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ





ధర్మపురి అరవింద్ అన్న గారి జన్మదిన పురస్కరించుకొని టీమ్ ఏడిల మరియు బిజెపి, బీజేవైఎం, ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణ%శీ%లో 50మంది రక్తదానం చేయడం జరిగింది. కేక్ కట్ చేయడం జరిగింది, ప్రభుత్వ హాస్పిటల్ లో పేసెంట్లకు పండ్లు పంపిన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇలెందుల శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ జేన్ సునీత వెంకట్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోరుట్ల రాజ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బట్టు జకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, కోమిరెడ్డి శేషు, ఇప్ప లింగారెడ్డి, హరి ప్రసాద్, రాహుల్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు బిజెపి శ్రేణులు. అన్నదానం చేసి చిన్నారులతో కలిసి భోజనం చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, కౌన్సి లర్ నరేష్, అలేఖ్య రాజా మురళి, ఉపాధ్యక్షుడు బింగి వెంకటేష్, సదుల వెంకట స్వామి, ప్రవీణ్ సింగ్, కంఠం శ్రీను,చెట్ల పెల్లి సాగర్, మహిళ బిజెపి నాయకురాలు స్వప్న, పద్మ తదితర నాయకులు

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

## మానవత్వంపై దాడుల్ని ఖండిద్దాం

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మానవత్వం పై దాడుల్ని ఖండిద్దామని జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చర్చాగోష్టి సెమినార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకటరాజం, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాసంఘాల సమావేశంలో ఏదునూరి వెంకటరాజ్యం రాపర్తి రాజు మాట్లాడుతూ.... దేశంలో బి.జె.పి. రెండవసారి అధికారంలోకి వచ్చి, మరికొద్ది నెలల్లో తిరిగి ఎన్నికులు "రానుండగా దేశంలో కల్లోల పరిస్థితులు నెలకొంటున్నాయని, ఈ ఎనిమిదేళ్ళ కాలంలో ప్రజల మేలు కోసం ఏమి చేయక పోగా మైనరిటీలు, దళితులు, అభ్యుదయ వాదులపై దాడుల్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పెంచుతున్నదని, దాడులను సమర్ధించుకోవడమే కాకుండా, ఎంకరేజ్ చేస్తున్నది. బిల్కిస్బనోను రేప్ చేసి తనకుటుంబ సభ్యులు 7 గురిని కిరాతకంగా! "హత్య చేసిన వారిని స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా జైలు నుంచి విడుదల చేయడమే. కాకుండా వారు సంఘ్ పరివారే సన్మాన గ్రహీతలు అయ్యారని అన్నారు. దేశం యావత్తు విస్తుపోయిందని,ఐనా సదురు నేరస్థుల్ని సంస్కార వంతులు అంటుందని, ఈ రకంగా మానవత్వం పట్ల దాడి పరాకాష్టకు చేరిందని అన్నారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని ప్రారంభం నుండే ఒప్పుకొనని ఆర్.ఎస్.ఎస్. ఇప్పుడు దాన్ని సమూలంగానే మార్చాలనే తన అసలు ఏకేందాను కొనసాగిస్తోందని, 370 ఆర్టికలుం రద్దు చేసి కాశ్మీర్ ను ముక్కలు చేసిందని, మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే పౌర "చట్టం" తీసుకోస్తున్నదని,అసలు హిందుయేతరులు ఎవ్వరికి ఓటు హక్కు అనవసరం అంటున్నదని, రిజర్వేషన్లను సమీక్ష కోరుతున్నది. లౌకికత్వం స్థానంలో మేజారిటీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నది. మొత్తంగా ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో దేశభక్తి



కలిగిన ప్రజా సంఘాలు, మేధావులు, వ్యక్తులుగా మనం ప్రస్తుత ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేస్తు వారిని చైతన్య వంతున్ని చేయాల్సి ఉందని, "భిన్నత్వంలో ఏకత్వం" సూత్రంగా విభిన్న జాతులు, మతాలు, సంస్కృతుల నిలయంగా ఉ న్న మన దేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని భావిస్తున్నామని, భావ సారూప్యత కలిగిన మనందరం ఇట్టి విషయాల్ని కూలంకశంగా చర్చించుకొని కార్యాదరణ రూపొందించుకోవడం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ ,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి అహల్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, జిల్లా కార్యదర్శి వెంకతమల్లు జిల్లా అధ్యక్షులు దేవదానంజిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలన దేశానికి ప్రమాదకరం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**లింగాలఘనపురం ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** లింగాల గణపురం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు 25, 26 తేదీలలో జరుగుతున్న సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం సిపిఎం పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గోసంగి శంకరయ్య జెండాను ఆవిష్కరించారు. లింగాల గణపురం దేశంలో 8 సంవత్సరాలు నరేంద్ర మోడీ పాలన దేశాన్ని ప్రమాదకరంగా మారింది ఇలాంటి బిజెపి పాలన అంతమొందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మొకు కనకా రెడ్డి ప్రజల ను కోరారు. లింగాల గణపురం మండల కేంద్రంలో రెండు రోజులపాటు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మండల కేంద్రంలో గౌడ సంఘం భవనంలో మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. ఈ క్లాసులకు ముఖ్యఅతిథిగా మూకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కోట్లాదిమంది ప్రజల శ్రమతో నిర్మించబడిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి చాకచక్యంగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించి దేశాన్ని దివాలాదీస్తున్నారు కరోనాతో ప్రజలు పనులు కోల్పోయిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర ధరలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, రైతులకు గిట్టుబాటు ధరలో పెంచడం లేదని, ఎస్సీ ఎస్టీ మహిళలపై దాడులు జరిగాయని, బిజెపి హేతర పాలక ప్రభుత్వాలు రాష్ట్ర బెదిరింపులకు గురిచేస్తున్నారని, కూల్చివేస్తు రాజ్యాంగాన్ని మార్చే కుట్రా చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, సాంబరాజు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు పోతకనూరి ఉపేందర్, మండల కమిటీ సభ్యులు తోటి



దేవదానం, రాపోలు సమ్మయ్య, ఆరె కొమురయ్య, మబ్బు ఉప్పలయ్య, చెన్నూరు ఉప్పలయ్య, ముగ్గు పోచయ్య, గోసంగి శంకరయ్య, తాళ్లపల్లి నరసింహ, మేడ శోభ షాడ యాదమ్మ, ఎండి హాతియా బేగం, కానుగంటి విజయ పాల్గొన్నారు.

# బాసర ఐఐటీ విద్యార్థి సురేష్ రాథోడ్ మృతికి బీఎస్పీ నిరసన

**చిగురుమామిడి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో బాసర త్రిబుల్ ఐటీ స్టూడెంట్ రాథోడ్ సురేష్ అనే విద్యార్థి మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని బహుజన సమాజ్ పార్టీ చిగురుమామిడి మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మండల ఇంచార్జి బోయిని బాబు మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ లో అనేక సమస్యలు నెలకొన్నాయని బహుజన్ సమాజ్ పార్టీ గత అనేక నెలలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తున్నది. ఈరోజు బాసర త్రిబుల్ ఐటీ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యపు విధానాల వల్ల ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న బహుజన రాజ్యంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడుకుంటామని అన్నారు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను తెలంగాణ రాష్ట్రంల ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొల్పి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికే ఆదర్శంగా ఉంచుతామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించినప్పుడే తెలంగాణలో ఉన్నత విద్య బాగుపడుతుందని విశ్వవిద్యాలయాలు బ్రతికి ఉంటాయని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బీఎస్పీ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుల నిలిగొండ బిక్షపతి, మండల కన్వీనర్ చిట్టెల



సతీష్, కుమారస్వామి, వేల్పుల సది, లక్ష్మయ్య, అఖిల్, అరుణ్, వినయ్, మనోజ్, నాని, అంజి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కె. కవిత పేరు ను బీజేపీ అనవసరంగా ఈడుస్తూ, తెరాస ను బద్నాం చెందుతుందని, ఆమెకు రాష్ట్ర ప్రజల అండదండలు ఉన్నాయని, ఆమే నిజాయితి తో ప్రజాసేవ చేస్తుందని రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చెర్మన్ జి. రాజేశం గౌడ్ అన్నారు. ఈరోజు ఉదయం కల్వకుంట్ల కవితను, ఆమె ఇంట్లో కలిసి, రాజేశం గౌడ్ సంఘీభవం తెలిపారు.



# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు

**కొడిమ్యాల ఆగస్ట్ 25( ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, 317 జీవో ఎత్తివేయాలని, విద్యా వాలంటీర్లను నియమించాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని ఒక ప్రకటన కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గోనే పెల్లి శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి, మండల అధ్యక్షులు గుడి భూపతిరెడ్డి, మండల నాయకులు ముమ్మాడి హరికృష్ణ, బొమ్మ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్ మండల పరిధిలోని ప్రధాన రహదారి లో వాహనాల తనిఖీ నిర్వహించిన స్థానిక ఎస్సై రామచంద్రం గౌడ్

# డా. సుగుణాకర్ రాజును సన్మానించిన మేము సైతం ఫౌండేషన్

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రి




ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి జనగామ స్థానికుడైన డాక్టర్ సుగుణాకర్ రాజు సూపరింటెండెంట్ గా నియమింపబడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చంపకిల్స్ ఎంసిఎచ్ హాస్పిటల్ లో డాక్టర్ సుగుణాకర్ రాజు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, గన్ను కార్తీక్, మహమ్మద్ అబ్బాస్, ఆసర్ల సుభాష్, కొండ్ర ప్రవీణ్, కొయ్యడ రవి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కవిత ను ఇంటికి వెళ్లి సంఘీభావం తెలిపిన జనగామ పట్టణ మహిళ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, జనగామ మండల మహిళ అధ్యక్షురాలు రేఖ, చేర్యాల మండల మహిళ అధ్యక్షురాలు మానస.

# నేడు డయల్ యువర్ డీఎం

**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల ఆర్టీసి బస్ డిపో పరిధిలోని వివిధ గ్రామాల లో సమస్యల పరిష్కారానికై ఈ నెల 26 శుక్రవారం రోజున డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. ఆర్టీసీని లాభాల దిశలో నడిపించటమే లక్ష్యంగా మరిన్ని మెరుగైన సేవలు ప్రయాణికులకు అందించాలన్న ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బిప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని విలువైన సలహాలు, సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారాల కోసం 9959225925 కు ఉదయం 11 నుండి 12 గంటల సమయంలో సంప్రదించాలని డిఎం వెంకట నర్సప్ప కోరారు.

# అండర్ 14లో వెండి పథకాన్ని సాధించిన ఆదిత్య

**భీమదేవరపల్లి ఆగస్టు 25 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాదుగుల నాగమణి సంతోష్



కుమార్ కుమారుడు మాదుగుల ఆదిత్య ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. మెదక్ లో నిర్వహించిన అండర్ 14 ఆరు వందల పరుగు పందాన్ని 1.29 సెకండ్ల వ్యవధిలో చేదించి వెండి పతకాన్ని సాధించాడు. సెప్టెంబర్ 8 వ తేదీన గుంటూరులో నిర్వహించే జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించాడు. ఆదిత్య గతంలో కూడా బంగారు వెండి పథకాలను సాధించినట్లు కోచ్ రవీందర్ తెలిపారు. ఆదిత్య వెండి పతకాన్ని సాధించడం పట్ల ముల్కనూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థి దత్తత

**ధర్మపురి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** ట్రిపుల్ ఐటీలో ఉన్నత విద్యాభ్యాసానికి స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా ధర్మపురికి చెందిన ఎన్నారై రామడుగు శివకుమార్ అయ్యోరి ప్రత్యూష కు ఆర్థిక సహకారం అందించడానికి



ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా విద్యార్థిని 6 సంవత్సరాల విద్యాభ్యాసానికి సంబంధించి పూర్తి ఖర్చులు (60 వేలు) తానే భరిస్తానని శివకుమార్ తెలిపారు. రామడుగు శివకుమార్ మొదటి సంవత్సరం ఖర్చులు రూ. 10 వేలు ఈరోజు స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ గొల్లపెల్లి గణేష్ ద్వారా మండల విద్యాధికారి బత్తుల భూమయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న చేతుల మీదుగా అందజేశారు. శివకుమార్ కు కన్వీనర్ గొల్లపెల్లి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పులు తీర్చలేక మనోవేదనతో ఉరివేసుకొని ఆత్మహత్య



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 25 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన మృతుడు నేమూరి నవీన్ కుమార్ 30 ఏళ్లు, అప్పులు చేసి గల్ఫ్ వెళ్లి పని సరిగ్గ దొరకక తిరిగి వచ్చాడు. ఇక్కడ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. చేసిన అప్పులు తీర్చలేక కుటుంబ పోషణకు డబ్బులు సరిపోక మానసిక వేదనతో ఈ రోజు ఉదయం ఇంట్లో ఒంటరిగా ఉండగా అతని ఇంటి షెడ్డు కి చీరతో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, 4 ఏళ్ల పాప, ప్రస్తుతము భార్య 8 నెలల గర్భిణి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటడం అయినది అని ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

# గాంధీలో ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వైద్య పరీక్షలు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో గురువారం మధ్యాహ్నం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. పీడీ యాక్టు కింద ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు జైలుకు తరలించే ముందు గాంధీ ఆసుపత్రికి భారీ బందోబస్తు మధ్య పోలీస్ వ్యాన్ లో తీసుకువచ్చారు. కేవలం పది నిమిషాల్లోపే వైద్య పరీక్షలు చేయించిన పోలీసులు తిరిగి వెంటనే గాంధీ నుంచి చర్లపల్లి సెంట్రల్ జైలు వైపు తీసుకెళ్ళారు. ఈసందర్భంగా కాజువాలిటీ వద్ద భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు పేషంట్లు, వారి సహాయకులను సైతం ఎమర్జెన్సీ వార్డులోకి అనుమతించకుండా అడ్డుకున్నారు.



# ఏకాగ్రత లక్ష్య సాధనకు దోహదపడుతుంది

- దీపస్ రీడింగ్ రూమ్ ప్రారంభం
- ఎంపీ డా. కె. లక్ష్మన్

**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు ఏకాగ్రత అలవర్చుకోవాలని, అలాంటి ఏకాగ్రత, అన్ని విద్యా పరమైన సౌకర్యాలు కలిగిన రీడింగ్ రూమ్ లు అందుకు దోహదపడతాయని రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మన్ అన్నారు. గురువారం పద్మారావునగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దీపాస్ రీడింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉన్నత విద్యా, ఉద్యోగాలు గాని సాధించాలంటే ఏకాగ్రత, స్టడీ మెటిరియల్, ప్రశాంత వాతావరణం ఎంతో అవసరమని, అలాంటి సౌకర్యాలు కల్పిస్తూ, పది మందికి ఉపాధి కల్పిస్తున్న రీడింగ్ రూముల నిర్వాహకులు అభినందనీయులన్నారు. జిల్లాలు, ఊర్ల నుంచి ఉన్నత విద్యా, సివిల్, గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి హైదరాబాద్కు వచ్చే యువతకు స్టడీ సెంటర్ లు చాలా ఉపయోగ పడుతున్నాయన్నారు. దీపస్ స్టడీ రూమ్ లో మొత్తం 180 మందికి సౌకర్యాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. డెమోక్రసీ గొంతు నులుముతున్నారు. రాజ్యాంగం ప్రసాదించిన కనీస హక్కులను కాలారాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎంపీ లక్ష్మన్ ఖండించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ... శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా బీజేపీ నేతలు యాత్రలు, సభలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం డెమోక్రసీ గొంతు నులమడమే అని అన్నారు. యాత్రను, దీక్షలను భగ్నం చేయడం సరికాదన్నారు. మునిగే పోయే నావగా టీఆర్ఎస్ తయారైందని, దాంతో ఫ్రస్టేషన్ లో ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. మజ్లిస్ తో జతకడుతున్న ప్రభుత్వం రాష్ట్రంలో అల్లర్లకు కుట్రపన్నుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రెసిడెంట్ శ్యాంసుందర్ గౌడ్, జనరల్



సెక్రటరీ మేకల సారంగపాణి, సికింద్రాబాద్ పార్టీ కోఆర్డినేటర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, హరినాథ్ నాయి, రీడింగ్ రూమ్ నిర్వాహకులు సత్యనారాయణ, సురేఖ, కిషోర్ బాబు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం

**మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి**


**మానకొండూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసన సభ్యులు డా. రసమయి బాలకిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లె గ్రామంలో ఈరోజు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుర్తింపు కార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంతో పాటు తెనుగువాని పల్లె గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా రసమయి మాట్లాడుతూ.... గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు ప్రజలను కలుపుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రహదారుల నిర్మాణంలాంటి ముఖ్యమైన పనులన్నీ ప్రభుత్వమే నేరుగా చేస్తుందని, గ్రామాల్లో పచ్చదనం పెంచడం, పరిశుభ్రత పాటించడం, అదేవిధంగా అన్ని కుల సంఘ భవనాలు, మహిళా సంఘ భవనాలు మరియు వైకుంఠ ధామాల నిర్మాణాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ఇల్లంతకుంట మండలంలో మిషన్ భగీరథ పనులలో నెలకొన్న సమస్యలపై అధికారులు క్షేత్ర స్థాయిలో



పర్యటించి పరిష్కరించాలని ఇందుకు ప్రజాప్రతినిధులు వారికి సహకరిస్తారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే రసమయి ప్రజలకు వివరించారు.

# జనగామలో సేవాలాల్ సేన జిల్లాస్థాయి సమావేశం

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లాస్థాయి సమావేశం సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రమేష్ మహారాజ్ పాల్గొని బంజారా జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ నాయకులు, యువకులు, ఒకే పార్టీ జెండాను పట్టుకొని వేలాడితే సరిపోదు, జాతి పక్షాన నిలబడి మన రిజర్వేషన్లు ఆరు శాతం నుండి పదిశాతం వరకు పెంచాలని, తండా డెవలప్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకు ఐటిడిఎ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర త్రిసభ్య కమిటీ చైర్మన్ చిన్న బాబు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేఖ్యా నాయక్ లు జిల్లా కమిటీ నియామక కార్యక్రమంలో పాల్గొని సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీని ప్రకటించారు. సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు భూక్యరాజు,ముడావత్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రంగయ్య నాయక్, జిల్లా కార్యదర్శి బానోతు సృజన్ నాయక్,జిల్లా కోశాధికారి మహేందర్ నాయక్, ప్రచార కార్యదర్శి భానోత్ అశోక్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవా నాయక్, కార్యవర్గ సభ్యులు గుగులోతు మల్లేష్ నాయక్, గూగుల్ తో రవీందర్ నాయక్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో



జనగామ జిల్లా అన్ని మండలాల నాయకులు వినోద్, విష్ణు, రాజేందర్, మల్లేష్, రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు, ఉచితాల పేరుతో రద్దు చేస్తే తిరుగుబాటు

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వి.యస్. బోస్**

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** దేశంలో సంక్షేమ పథకాల ఉచితాల పేరుతో రద్ధు చేయాలని మోడీ చేస్తున్న ప్రయత్నాలను దేశ కార్మిక వర్గం ప్రతిఘటిస్తారని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి.ఎస్. బోస్ హెచ్చరించారు. గురువారం జనగామ జిల్లా ఏఐటీయూసీ 3వ మహాసభలకు కెమిడి మల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రజల సొమ్ము దేశ సంపద,తన మిత్రులైన ఆధాని, అంబానీ లాంటి కోటీశ్వరులకు 11 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల మాపి చేశారని, దోచుకున్న సొమ్ము జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై జీఎస్టి పేరుతో పన్నులు వసూలు చేస్తున్నారని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు అతి తక్కువ ధరలకు అమ్ముతున్నారని, ఫలితంగా దేశంలో 5 లక్షల కంపెనీలు మూతపడ్డాయని, అందులో పనిచేసే లక్షల మంది కార్మికులు బజారున పడ్డారని అన్నారు. 44 కార్మికుల చట్టాలను 4 కొడ్ లుగా మార్చి కార్మికుల శ్రమను అక్రమంగా దోచుకోమని పెట్టుబడిదారులకు చట్టాల ద్వారా వీలు కల్పించాలని మోడీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అదికార దాహం కోసం హిందూ దేశంగా మార్చాలనే దుర్బితితో ప్రజల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొట్టడాన్ని ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బి. వెంకటేష్, జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ విస్తరణకు ప్రతినబునాలని పిలుపునిచ్చారు. మహాసభకు ముందు ఆర్ టి సి చౌరస్తా నుండి భారీ కార్మిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మోటే శ్రీశైలం, చామకూర యాకుబ్, గుండెల్లి రాజు,




రావుల సదానందం, సుద్దాల యాదగిరి, సిద్ధులు, లింగాల రాములు, ఎం.సాయిలు, పాకాల స్వామి, ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, దయా నగేష్, యాదగిరి, గోలనుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

**రఘునాథపల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** మహిళలు ఆర్థికంగా మరింత



ఎదుగుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తాసిల్దార్ అన్వర్ ఎస్సై వీరేందర్ అన్నారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని నవభారత్ సమైక్య 13వ మహాసభ రైతు వేదిక లో జరగగా అధ్యక్షురాలు ఇందిరా అధ్యక్షత వహించారు వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు ఎలాంటి కష్టం వచ్చిన పోలీస్ 'షీ టిం' ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# గాంధీలో అభివృద్ధి పనుల పరిశీలన

**టీఎస్ఎమ్ఎస్ఐడీసీ ఛైర్మన్, ఎండీ**

**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిని గురువారం టీఎస్ఎమ్ఎస్ఐడీసీ (తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్



డెవలప్మెంట్ కార్పొరేషన్) ఛైర్మన్ ఎర్రొళ్ళ శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్, డీఎమ్ఈ కె. రమేశ్ రెడ్డిలు సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రి లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మాత, శిశు కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించిన వారు ఈసందర్భంగా 8వ ఫ్లోర్ లో ఆర్గాన్ ట్రాన్స్ప్లాంట్ సెంటర్, 3వ ఫ్లోర్ లో ఇన్ఫెర్టిలిటీ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదించారు. అలాగే డైట్ క్యాంటీన్ కొత్త బిల్డింగ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అటెండెంట్స్ డైట్ షెడ్, కాజువాలిటీ, ఏఎంసీ, సిటీస్కాన్, ఎంఆర్ఐ, ఓపీ, ఐసీయూ గదులకు వెళ్ళి సమస్యలు, సౌకర్యాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ డా. రాజారావు, టీఎస్ఎమ్ఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీయర్ రాజేంద్రకుమార్, ఓఎస్డీ డా. కిరన్, ఆయా డిపార్ట్ మెంట్ల హెచ్ఓడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేషంట్ కు సినిమా చూపిస్తూ 'ఆపరేషన్'

**గాంధీలో అరుదైన సర్జరీ సక్సెస్**

**పేషంట్ స్పృహలో ఉండగానే మెదడు లోని కణితి తొలగింపు**

**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో మరో అరుదైన శస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. పేషంట్



స్పృహలోనే ఉండగా మెదడులోని కణితి (ట్యూమర్) ను న్యూరోసర్జరీ, అనిస్తీషియా వైద్యులు తొలగించినట్లు సూపరింటెండెంట్ డా. రాజారావు తెలిపారు. దాదాపు రెండు గంటల పాటు సర్జరీ చేసిన వైద్యులు పేషంట్ కు ట్యాబ్ లో సినిమా చూపెడుతూ ఆపరేషన్ ను చేశారు. సినీ నటుల గురించి పేషంట్ ను అడుగుతూ వైద్య సిబ్బంది రోగి అటెన్షన్ ను డైవర్ట్ చేస్తూ పేషంట్ సినిమా చూస్తుండగానే, వైద్యులు మెదడు లోని కణతిని సులభంగా తొలగించారని, ఈ సర్జరీని అవేక్ క్రేనియటోమి అంటారని ఆయన వివరించారు. శస్త్రచికిత్స లో న్యూరోసర్జరీ విభాగం ప్రొఫెసర్ డా.ప్రకాశ్ రావు, డా.ప్రతాప్ కుమార్, నాగరాజు, అనిస్తిషీయా ప్రొ.శ్రీదేవి, డా. సారయ్య, ప్రతీక్ష, అబ్బయ్య, పీజీ వైద్యులు కిరన్, గిరీష్, యామిని, స్ఫూర్తి, స్టాప్ నర్స్ రాయమ్మ, సవిన, రజని, సుమ, వార్డ్ బాయ్స్ నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఆపరేషన్ను విజయవంతంగా చేసిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ రాజారావు అభినందించారు.

# పరామర్శ

**తరిగొప్పుల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో నీల లక్షయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామ అభివృద్ధి ప్రదాత అర్జుల సంపత్ రెడ్డి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాషబోయిన రాజు, పాఠశాల చేర్మెన్ నీల సంపత్ ప్యాక్స్ డైరెక్టర్ పాండ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

## టీఎస్ యుటిఎఫ్

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిబిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ కొరకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున




ఉద్యమించాల్సిన అవసరం ఉందని టిఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్ కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు పి చంద్రశేఖర అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంజిత్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగంపై నిర్లక్ష్య వైఖరిని ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తుందని విద్యారంగంపై కనీసం సమీక్ష కూడా నిర్వహించడం లేదని ఏడు సంవత్సరాలు అయినా పదోన్నతులు లేవని నాలుగు సంవత్సరాల నుండి బదిలీలు జరగడంలేదని ప్రభుత్వ విధానాల ఫలితంగా అనేకమంది ఉపాధ్యాయులు కనీసం ఒక ప్రమోషన్ పొందకుండానే రిటైర్ అవుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలు కూడా కార్యరూపడం దాల్చడం లేదని కేజీబీవీ మోడల్ స్కూల్స్ మరియు జిల్లా మండల పరిషత్ పాఠశాలలో కనీస వసతులు కూడా మృగ్యం అయ్యాయని అన్నారు. విద్యారంగ పరిరక్షణ కొరకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ధాతవేత ధోరణికి నిరసనగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినం జరుపుకోవాలని ప్రతి ఉపాధ్యాయుడు నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాలలో నిరసన తెలిపాలని అదేవిధంగా సెప్టెంబర్ 4వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు ఉంటాయని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి సమస్యలను సాధించుకోవడానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి సుధీర్ రెడ్డి కార్యదర్శులు శ్రీహరి, మదూరి వెంకటేష్, కందుల శ్రీనివాస్, వెంకటాద్రి, యాతం రమేష్, సుధాకర్, మంగు జయప్రకాష్, బాబయ్య, చిక్కుడు శ్రీనివాస్, మాధవి, లలిత, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 రూల్స్ 2011 పుస్తకం ఆవిష్కరణ

**స్టేషన్ ఘన్‌పూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** స్టేషన్ ఘన్‌పూర్ ఎసిపి డి రఘు చందర్, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు తల్లిదండ్రులు ,వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 రూల్స్ 2011 పుస్తకాలను ఏసీబీ




కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మాట్లాడుతూ.... వృద్ధులపై వేధింపులు ఆపాలని ప్రతి ఒక్కరు వయోవృద్ధుల పట్ల గౌరవంతో మెలగాలని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులో ఎంత ప్రేమగా పోషించారో అదేవిధంగా పిల్లలు కూడా తమ వయోవృద్ధ తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని తెలిపారు. వయోవృద్ధుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ 14567ను ఏర్పాటు చేయడం జరిగిందని, హెల్ప్ లైన్ నెంబర్ ఉ 8.00 గం - రాత్రి 8.00 గ%శీ% వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. వయో వృద్ధులు ఎటువంటి వేధింపులకు గురైన, మానసిక భావోద్వేగాలకు సలహా మరియు సూచనలు, నిరాశ్రయులకు మరియు ఆదరణ ,చట్టపరమైన మార్గదర్శకత్వం మరియు వృద్ధాశ్రమాలు /సంరక్షకులు/ కాలక్షేప కేంద్రాల గురించిన సమాచారం కోసం ఈ సేవలను ఉపయోగించుకో వలసినదిగా కోరారు.

## మంజూరు అయిన పనుల ప్రొసీడింగ్స్ అందించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్‌పూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రం లోని శివునిపల్లి గ్రామ పరిధిలోని పద్మావతి గార్డెన్స్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పలు గ్రామాల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, యం.ఎల్.సి, సి.డి.పి నిధుల ద్వారా మంజూరు అయిన పనుల ప్రొసీడింగ్స్ కాపీలను పలు సంఘ నాయకులకు, సర్పంచులకు, యం.పి.టి.సి. లకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 41,00,000 రూపాయలను లబ్దిదారులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అందించారు. ధర్మసాగర్, వేలేరు, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్, రఘునాథ్ పల్లి, చిల్పూరు, లింగాల ఘనపూర్ తదితర మండలాలకు చెందిన లబ్దిదారులు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ని కలిసి చెక్కులు తీసుకున్నారు.




# సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు జన్మదిన సందేశాలు

**హైదరాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** సామాజిక తత్వవేత్త, తెలంగాణ బిసి కమీషన్ తోలి చైర్మన్ బి.ఎస్.రాములు 74 జన్మదినం సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి పలువురు ప్రముఖులు జన్మది సందేశాలు పంపారు. ఈ సందేశాలను బి.ఎస్.రాములు పత్రికలకు విడుదల చేశారు.బుద్ధిజం, అంబేద్కరిజాన్నీ మూస పద్ధతికి దూరంగా వివరించి విశ్లేషించడంలో బహు నేర్పరి బి.ఎస్.: జి. లక్ష్మి నర్సయ్య తెలుగు సమాజంలో విప్లవ వామపక్ష ఉద్యమాలు తమను తాము పునఃపరిశీలించుకోడానికీ, కొన్ని గుర్తించదగిన మార్పుల్ని చేర్పుల్నీ తమలో తెచ్చుకోటానికీ చాలావరకు బి.ఎస్.రాములే కారకుడంటే ఆశ్చర్యం లేదు.తాను అడిగిన ప్రశ్నలూ, చేసిన తాత్విక రాజకీయ విశ్లేషణలు మన భావ వాతావరణాన్ని పెద్ద కుదుపుకు గురిచేశాయి. ఇప్పుడు బహుజనవాదంగా సాగుతున్న ఆలోచనలూ, అవగాహనా వేళ్లూనుకోవడంలో వైతాళిక పాత్ర నిర్వహించాడు బి.ఎస్. 90 లలోనే దళిత రచయితల కళాకారుల మేధావుల వేదికను స్థాపించి పీడితకుల సాంస్కృతిక ఉద్యమానికి దారులు వేసిన ముఖ్యుల్లో తాను అతి ముఖ్యుడు. బుద్ధిజంనీ, అంబేద్కరిజాన్నీ మూస పద్ధతి కి దూరంగా వివరించి విశ్లేషించడంలో బహు నేర్పరి బి.ఎస్. కథకుడిగా, నవలాకారుడిగా, తాత్వికుడిగా, ఆలోచనా పరుడిగా కొత్త నీళ్లను పాత ప్రవాహంలోకి వరదలెత్తించిన ఈ బహుజన లెజెండ్ తెలంగాణ ప్రభుత్వం లో బి.సీ.కమిషన్ చైర్మన్ గా చారిత్రక పాత్రను నిర్వర్తించాడు. అసమాన్య సామాజిక ఉద్యమకారుడు బి.ఎస్: ఆచార్య వానపల్లి వెంకటరావు, తత్వశాస్త్ర శాఖాధిపతి ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నం అసమాన్య సామాజిక ఉద్యమకారుడు, విశ్వ ప్రేమికుడు, పంచభూతాల సమూహ మైన ఈ జీవితం ఈ విశ్వంలో జీవిస్తున్న అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్న పుడు ఈ మానవుల మధ్య సామాజిక రాజకీయ ఆర్థిక వ్యత్యాసాలు ఎందుకని ప్రశ్నించిన విశ్వ తాత్వికుడు 73 ఏళ్లు పూర్తి చేసుకుని 74వ ఏట అడుగుతున్నా ఈ శుభ సమయంలో ఆశించినవి, సాధించిన సాధించవలసిన ఎన్నో మహా ఘట్టాలను నెమరువేసుకుంటూ తన అనుసరించిన తాత్విక విధానాలు, తను సూచించిన అనేక పరిష్కారాలు, తను స్థాపించిన “సామాజిక తాత్వి విశ్వవిద్యాలయం” సాధించిన ఘన విజయాలు, రచించిన వందలాది పుస్తకాలు, వేలాది వ్యాసాలు భావితరాలకు ముఖ్యంగా అనగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో రచించిన మార్గదర్శకమైన రచనలు ఎన్ని తరాల కైనా ఒక దిక్సూచిగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు. డాక్టర్ బిఎస్ రాములు గారు ఈ సమాజాన్ని తన జీవిత కాలంలో చారిత్రిక, తాత్విక, మానసిక, సామాజిక, రాజకీయ, శాస్త్రీయ, మానవత్వపు కోణాల నుంచి ఈ సమాజాన్ని పరీక్షించి పరిష్కారాలు కనుగొనే ప్రయత్నంలో వివిధ సమూహాలతో తను చేసిన సావాసాలు ,ఉద్యమాలు, ఊరేగింపులు, చర్చలు, పరిశీలనలు, తాత్విక అధ్యయనాలు, పరిశీలించిన ప్రపంచ రాజ్యాంగాలు, శాస్త్రీయ పరిష్కారాలు, మేధావుల వక్రభాష్యం లు, అసమానతలపై ఓ ఎక్కుపెట్టిన బాణం వలే విసిరిన అనేక గ్రంథాలు, ఆస్తిక నాస్తిక వాదన సమూహాలతో జరిపిన చర్చలు, దోపిడీదారుల ఆట కట్టించాలని ఆలోచనతో తను వేసిన తాత్విక పునాది, ఆ పాల గోపాలానికి అర్థమయ్యే ఈ విధంగా సామాన్యుల కు అంద నంత ఎత్తు లో ఉన్న తత్వశాస్త్రాన్ని అలవోకగా వేలాది సమూహాలకు బోధించిన ఒక మహా తత్వ శాస్త్ర బోధకునిగా, ముఖ్యంగా మనిషిని ప్రేమించే తత్వం మనిషిలోనే అంతర్గతంగా ఉంటుందని ఈ సమాజానికి ఒక మేల్కొలుపు లాంటి సందేశం శ్రీ బి ఎస్ శ్రీరాములు గారి జీవన గమనం. ఇప్పటికీ ఎప్పటికీ ఎన్ని తరాల కైనా ఒక మహా ఆదర్శ పురుషుడు గా చరిత్రలో నిలిచిపోయే ఒక మహా వ్యక్తిత్వాన్ని నిర్మించుకున్న శ్రీ బి ఎస్ రాములు గారు కారణజన్ములు. మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకుని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను.

**ఆత్మీయ అనుబంధ లేఖ: డా. కత్తి పద్మారావు, లుంబినం, అంబేద్కర్ రీసర్చ్ సెంటర్**

**బహుజన తత్త్వవేత్త, కథాకథన శిల్పి, సామాజిక విప్లవకారుడు బి.ఎస్. రాములు కు జన్మదిన శుభాకాంక్షలు**

మీ ఏడుపదుల జీవితంలో విద్య, అధ్యయనం, పోరాటం, రచన, ఆర్గనైజేషన్, కరస్పాండెన్స్, కమిట్మెంట్ మహోన్నతంగా నడిచాయి. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందంటే అందులో మీ కృషి గణనీయంగా ఉంది. ఈనాడు ఎం.ఎల్. పార్టీలు, కమ్యూనిస్టులు, మార్క్సిస్టులు కులం వైరుధ్యం గురించి మాట్లాడుతున్నారంటే అందులో మీ పాత్ర గణనీయంగా ఉంది. మీ. డిక్టేషన్, మెథడాలజీ లో ఫ్లూయన్స్ ఉంది. శైలి సులభ గ్రాహ్యం. తత్త్వంలో కథనం,



కథనంలో తత్త్వం అల్లగలరు. మీ నవలల్లో దృశ్యీకృత చిత్రాలున్నాయి. సామాజిక జీవనాన్ని మీరు బొమ్మ కట్టించారు. మీది స్నేహ పూర్వకమైన సంభాషణ. మీ సంభాషణలో తత్త్వం, జ్ఞానం, సమకాలీనత, ఎక్కువగా ఉంటాయి. మీ సంభాషణలో జ్ఞాపనం ఎక్కువగా ఉంటుంది. పూర్వ జ్ఞానం, వర్తమాన అధ్యయనం భవిష్యత్ దర్శనం వున్న వాడే గొప్ప రచయిత. అటువంటి గొప్ప రచనలు మీరు చేశారు. మీ గతితర్క తత్వ దర్శన భూమిక ఆధ్యయన గ్రంథంలో డైలక్టిక్స్ ని సమాజానికీ అన్వయం చేసిన నిపుణత ఉంది. నేను చదివిన పుస్తకాలలో ఏంగిల్స్ రాసిన “డైలేక్టిక్స్ ఆఫ్ నేచర్ “గొప్పది. అంబేద్కర్”ఇన్హిలేషన్ ఆఫ్ కేస్ట్” గొప్పది. బెట్రాండ్ రస్సెల్, “వెస్ట్రన్ ఫిలాసఫర్స్” గొప్ప పుస్తకం. షెల్లీ పొయెట్రీ లో కూడా రివల్యూషన్ అండ్ రోమాంటిజం మిక్సెడ్ గా ఉన్నాయి.నేను చదివిన వారిలో ఖలీల్ జిబ్రాన్ పొయెట్రీ చాలా గొప్పది. మీ గతితార్కిక తత్వ భూమిక కూడా ఆ స్థాయికి చెందినదే. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ డైరెక్టర్ ప్రసన్నకుమార్, ఛైర్మన్ శేషగిరి నా గ్రంథాలయాన్ని వీక్షించి “ఒక జిల్లా గ్రంధాలయం అంత పెద్దది, ఒక స్టేట్ గ్రంధాలయం అంతా జ్ఞాన సంపత్తి కలది “ అని అన్నారు. మీ రచనల్లో సూక్తులు, సందేశాలు ఉంటాయి. శైలీ గమనం ఉంటుంది. వ్యక్తిత్వ నిర్మాణం మీద మీరు రాసిన గ్రంథాల్లో ఉద్యమ దృష్టి, సామాజిక దృష్టి వున్నాయి. మీరు బి.సి.కమీషన్ ఛైర్మన్ గా మండల కమీషన్ రిపోర్టులు తెలుగు చేయడం గొప్ప కృషి. మీరు నిరంతర రచనా జీవి. రాబోయే తరాలకు మీరు వేగుచుక్క. మీరు డిజప్పాయింట్ అవ్వవలసిన విషయాలు ఏమీ లేవు. అన్నీ మనం చేయలేము. చెయ్యకూడదు కూడా. నిన్న చేసింది ఎప్పుడూ ఎక్కువే. స్మృతి, జ్ఞాపనం మనకు జీవ శక్తులు. వర్తమానం భవిష్యత్తుకు సోపానం. మనం మరొకరితో పోల్చుకోవడం అనవసరం. కే.సి.ఆర్ ముఖ్యమంత్రి చేయగలడు. కానీ మీలా రచనలు చేయలేడు కదా! పదవులు కూడా శాశ్వతం కాదు. చాలా మందికి ఇప్పుడు వినపడటం లేదు. చాలా మందికి కనపడం లేదు. చాలా మందికి మతిమరుపు. అన్ని కార్యక్రమాలు అందరికీ జరుగుతాయి. మనకే శక్తి ఉందో మనం తెలుసుకుని దాన్ని నిరంతరం పనిలో ఉండి ముందుకెళ్లడం మంచిది. త్రిపురనేని మధుసూదనరావు ఒక దశలో డిజప్పాయింట్ కి గురయ్యారు. వందల మంది శిష్యులు ఉన్నా నన్నెవరూ పలకరించడం లేదని భయపడ్డాడు. నిఖిలేశ్వర్ కంటే జ్వాలా ముఖి ముందే చనిపోయాడు. కానీ జ్వాలా ముఖిలో ఉన్న ప్రతిభ నిఖిలేశ్వర్కి లేదు కదా.! జ్వాలాముఖి శరత్ చంద్ర ఛటర్జీ జీవిత చరిత్రను అనువదించాడు. అది చాలా పెద్ద పని. చాలా మంది చనిపోయిన వాళ్ళు బతికే ఉన్నారు.చలం బతికే ఉన్నాడు. ఆరుద్ర బతికే ఉన్నాడు. వంగపండు ప్రసాద్ బతికే ఉన్నాడు. గూడ అంజయ్య బతికే ఉన్నాడు. బతికున్న వాళ్ళు చాలా మంది చనిపోయారు. కారణం వాళ్ళు ఔట్ డేట్ అయిపోయారు. మనం నిత్యం ఆధునీకరించబడాలి వందేళ్లు బతికే అవకాశం ఉంది. బెట్రాండ్ రస్సెల్ వందేళ్లు బతికాడు. వంద పుస్తకాలు రాశాడు. ముప్పై దేశాలు తిరిగాడు. ఆయన కమిట్మెంట్ బలంగా ఉంది. అంబేద్కర్ 66 ఏళ్లు బతికినా లక్ష పేజీలు రాశాడు. భారతదేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. ఇంకా ఉంటాడు. మనం ఆ మార్గంలో నడుద్దాం.

# కల్వకుంట్ల కవిత కుటుంబానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘీభావం

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** కెసిఆర్ కుటుంబంపై ఈగ వాలనీయం, కెసిఆర్ వెంటే మొత్తం తెలంగాణ ప్రజానీకం, రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన ఆ కుటుంబం కోసం ఏ త్యాగానికైనా పార్టీ మొత్తం సిద్ధమని, మచ్చలేని కెసిఆర్ కుటుంబంపై బిజెపి విషం, బీజేపీ ఆటలు తెలంగాణలో సాగనీయమని, కల్వకుంట్ల కవిత కుటుంబానికి జనగామ జిల్లా సంఘీభావం తెలుపుతూ టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి హెచ్చరించారు. సంజయ్ పాదయాత్రను ప్రశ్నించారు. బిజెపి వైరిని దుయ్యబట్టారు. పగటి కలలు కంటున్న బిజెపికి మునుగోడులో గోడే మిగులుతుందని మీడియాతో మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కుటుంబానికి జనగామ జిల్లా టిఆర్ ఎస్ పార్టీ, అండగా ఉంటామని , ఎన్నో త్యాగాలకు ఓర్చి, తెలంగాణను తెచ్చి, బంగారు తెలంగాణ చేస్తున్న సిఎం కెసిఆర్, కెటిఆర్, కవిత కుటుంబం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటాం అని అన్నారు. మచ్చలేని కెసిఆర్ కుటుంబంపై బిజెపి విషం చిమ్ముతున్నది. కవితకు సంబంధం లేని విషయంలో లిక్కర్ బురద చల్లింది. ఎమ్మెల్సీ కవిత కు సంబంధం లేని కేసు లో ఇరికించాలని చూస్తున్నారు. కవితమ్మ జోలికి వస్తే తెలంగాణ యావత్తు కన్నెర్ర చేస్తది. ఆ ఆరోపణలను తిప్పికొట్టే సరికి... నిన్న బిజెపి కార్యకర్తల పేరుతో గూండాలను ఆమె ఇంటి మీదికి పంపిందని ఆరోపించారు. మొన్న పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పులలో బండి సంజయ్ బౌన్సర్లు, గూండాలు టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేశారు. నలుగురు కార్యకర్తల తలలు పలిగాయి. చేతులు విరిగాయి. సామాన్య ప్రజలపై రాళ్ళు రువ్వారు. అందులో సత్యమ్మ అనే ఓ మహిళకు తీవ్రంగా దెబ్బలు తగిలాయి. అయినా ఓపిక పట్టాం. ప్రజాస్వామ్యంపై నమ్మకంతో బండి సంజయ్ ని ఏమీ అనలేదు. ఇవ్వాళ జనగామ జిల్లాలో విధ్వంసం సృష్టించడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర పన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయమని బిజెపి వాళ్ళను రెచ్చగొట్టి, ఉసి గొల్పాడు. చివరకు పోలీసులనే బెదిరించి, రౌడీ యిజానికి దిగాడు. మత చిచ్చులతో బిజెపి చిల్లర రాజకీయాలు, బిజెపి విష పూరిత విద్వేషాలని రెచ్చ గొడుతున్నది. ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్ల ప్రయోజనాన్ని పొందాలని చూస్తున్నది. కెసిఆర్ వెంటే మొత్తం తెలంగాణ ప్రజానీకం ఉన్నారు. టీ ఆర్ ఎస్ ఉద్యమ పార్టీ... కేసీఆర్ ఉద్యమ నాయకుడు. కేసీఆర్ ను ఎదుర్కోలేక బీజేపీ కుంటి సాకులతో... కవిత పై నిరాధార నిందారోపణలు చేస్తోంది. కేసీఆర్ పై ఇలాంటి ఆరోపణలు చేసినా ఉక్కు సంకల్పం తో ఉద్యమాన్ని నిలబెట్టారు. కేసీఆర్ ను ఎలా ఎదుర్కోవాలో తెలియక బీజేపీ బురద జల్లే రాజకీయం చేస్తోంది. తప్పుడు కేసులకు టీ ఆర్ ఎస్ బెదిరిపోదు.. లొంగి పోదు. అని వివరించారు. ఈ




కార్యక్రమంలో చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, స్టేషన్ ఘణపూర్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు నామాల బుచ్చయ్య, జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ రమ దేవి, నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ సునీత, సోషల్ మీడియా ఇంచార్జ్ రమ్య, మార్కెట్ డైరెక్టర్ చిగురు సరిత, రఘునాథ్పల్లి మండల మహిళా అధ్యక్షురాలు మమతా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మేన్నేని రాజనర్సింగరావు జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగారావు జన్మదిన




వేడుకలను కొడిమ్యాల మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని నమిలికొండ, పూడూరు, చెప్యాల, కొండాపూర్ గ్రామాల్లో కేకు ను రాజనర్సింగరావు తో కట్ చేయించి, స్వీట్లు తినిపించి, శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, సర్పంచులు పిల్లి మల్లేశం యాదవ్, ఎంపిటిసి లు సామల లక్ష్మణ్, బసవేణి మహేష్, కో ఆప్షన్ సభ్యులు నజీరుద్దీన్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు అంకం రాజేశం, నాయకులు గంగుల మల్లేష్ యాదవ్, మ్యాకల మల్లేశం, చీకట్ల మహేష్, చల్ల లక్ష్మణ్, సందీప్, దేవయ్య, ఏఎంసీ డైరెక్టర్ తైదల లక్ష్మణ్, పిఎసిఎస్ డైరెక్టర్లు మహంకాళి గంగరాజం, కనకట్ల రవి, అబ్దుల్ శుఖూర్, బైరి వెంకటి, గుండు రాజ్ కుమార్, దీకొండ చంద్రశేఖర్, పార్లపల్లి ప్రభుదాస్, రాజ్ పాల్, భాస్కర్, డేవిడ్ రమేష్, సుంకే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే పిల్లలకు క్రమశిక్షణ

## -ఎన్నారై చెదలు రాజు

**కథలాపూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** క్రీడలతోనే పిల్లలకు క్రమశిక్షణ నేర్పొచ్చని ఎన్నారై చెదలు రాజు అన్నారు. గురువారం చింతకుంట



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.5 వేలు విలువగల వాలీబాల్స్, వాలీబాల్ నెట్స్, ఖోఖో పోల్స్ క్రీడ సామగ్రిని పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై చెదలు రాజు మాట్లాడుతూ... పాఠశాలలో చేరే విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను కూడా అవసరమని. అన్నారు. తాను కూడా చిన్నప్పుడు టెన్నిస్ క్యాంపులో పాల్గొన్నానని, అప్పుడు జరిగిన ఓ జ్ఞాపకం ఇప్పటికీ గుర్తుంటుందని చెదలు రాజు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలని, వారి జీవితాల్లో వెలుగులు నింపేలా విద్యార్థులకు కృషి చేసేందుకు ముమ్ముందు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సుగుణాకర్ రాజు సేవలు ప్రశంసనీయం

**జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు):** జనగామ ఎంసీహెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజుపదవీ బాధ్యతలు చేపట్టిన వైద్య సేవలు ప్రశంసనీయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సుగుణాకర్ రాజును సన్మానించారు. నాటి నుండి నేటి వరకు నాలుగు వేల తొమ్మిదివందల రెండు డెలివరీలను చేసి రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఎంసీహెచ్ సామర్థ్యంతో పోల్చుకుంటే అత్యుత్తమమైన సేవలను అందిస్తున్నామని అన్నారు. చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున లింగయ్య, ఎంపీపీ కళింగ రాజు, డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మహేందర్ , జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రమణా రెడ్డి మాట్లాడుతూ.... అత్యుత్తమమైన సేవలు అందుతున్నాయని, ఇంకా మంచి సేవలను ఇంతకంటే తక్కువ తగ్గకుండగా ఇంకా మెరుగైన సామర్థ్యం తో చెయ్యాలని కోరారు. మెడికల్ కాలేజీ కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ని మెమోంటో తో సన్మానించారు.




PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com